## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:337 | శుక్రవారం జూలై 10, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్స్ ఆర్థిక వ్యవస్థ



దేశ ఆర్థిక వ్యవస్థలో 10శాతం వాటా సాధించేలా ప్రణాళికలు
తెలంగాణను అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం
ఓఆర్ఆర్ లోపలున్న పరిశ్రమలను ఓఆర్ఆర్ వెలుపలకు తరలింపు

**హైదరాబాద్‌ను కాలుష్యం నుంచి తప్పించే చర్యలు ఇండియాస్ నెక్ట్స్- జెన్ సోలార్ మాడ్యూల్ యూనిట్ ప్రారంభంలో సిఎం రేవంత్**

హైదరాబాద్,జూలై9: 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్స్ ఆర్థిక వ్యవస్థగా ఎదుగు తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. షాబాద్ మండలం సీతారాంపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియాస్ నెక్ట్స్- జెన్ సోలార్ మాడ్యూల్ యూనిట్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడారు. యువతలో నైపుణ్యాభివృద్ధి కోసమే.. స్కిల్స్ యూనివర్సిటీ నెలకొల్పాం. ఏటా 1.10 లక్షల మంది యువత ఇంజినీరింగ్ పట్టాలతో బయటకి వస్తున్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పరిశ్రమలు రావాలి. బ్లూకాలర్ ఎంప్లాయిస్‌లో కొత్త స్కిల్స్ పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. సీతారాంపురం ప్రజల త్యాగాల వల్లే ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటయ్యాయని తెలిపారు.

వివరాలు 2 లో..






## మనది నాగరికత బంధం రెండు దేశాల ప్రజల్ని అది కలుపుతోంది: మోదీ

● ప్రంబనన్ దేవాలయం వద్ద ప్రధాని మోదీ, ఆ దేశాధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో

యోగ్యాకార్తా: సాంస్కృతిక, నాగరికత పరమైన బంధాలు భారత్–ఇండోనేసియాలను కలుపుతున్నాయని భారత ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు. ఇండోనేసియా పర్యటనలో భాగంగా అధ్యక్షుడు సుబియాంతోతో కలిసి యోగ్యాకార్టాలో ఉన్న 10వ శతాబ్ద కాలం నాటి అతిపెద్ద హిందూ ఆలయం– ప్రంబనన్‌ను బుధవారం ఆయన సందర్శించారు. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ– భారతదేశం మాదిరిగానే ఇక్కడి గాలిలోనూ సాంస్కృతిక పరిమళాలు ఉంటాయని విన్నానని, ఈ సాంస్కృతిక వారసత్వం ఇరు దేశాలను ఒక్కటి చేస్తోందని మోదీ చెప్పారు. దాదాపు 1,200 ఏళ్లపాటు ఆలయాన్ని కాపాడుతూ వచ్చినందుకు ఇండోనేసియా ప్రజలకు, పాలకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడకు రాగానే మహా మృత్యుంజయ మంత్రం, ఓం నమఃశివాయ అనే మంత్రం వినిపించడం హృదయాన్ని హత్తుకుందన్నారు. ఇరువురు దేశాధినేతలు కలిసి ప్రంబనన్ ఆలయ పునరుద్ధరణ ప్రాజెక్టును ప్రారంభించారు. ఇండోనేసియా పర్యటన ముగించుకున్న మోదీ ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ చేరుకున్నారు. మిత్రబంధాన్ని మరోసారి చాటుకుంటూ ఆయనకు వీడ్కోలు ఇచ్చేందుకు ఇండోనేసియా అధ్యక్షుడు కూడా జకార్తా విమానాశ్రయానికి వచ్చారు.

## కళాకారుల ఆరోగ్యం, సంక్షేమం కూడా ముఖ్యమే



● కళాకారులతో మాట్లాడినప్పుడు వారి ఆరోగ్య సమస్యలు గుర్తించా
● అందుకే వారి ఆరోగ్యం కోసం ఉచిత వైద్య చికిత్స ఏర్పాటు చేశా
● ఎక్స్ వేదికగా డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ వెల్లడి

అమరావతి,జూలై9: సంప్రదాయ కళలను పరిరక్షించడం అంటే వాటిని ప్రోత్సహించడం మాత్రమే కాదని, వాటిని జీవనాధారంగా చేసుకున్న కళాకారుల ఆరోగ్యం, సంక్షేమాన్ని కాపాడటం కూడా ప్రభుత్వ బాధ్యత అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ హస్తకళా మహోత్సవం సందర్భంగా హస్తకళాకారులు, చేనేత కార్మికులతో మాట్లాడిన సమయంలో వారు ఎదుర్కొంటున్న వృత్తి సంబంధిత ఆరోగ్య సమస్యలు తన దృష్టికి వచ్చాయని ఆయన పేర్కొన్నారు. ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ స్పందిస్తూ.. హస్తకళా మహోత్సవం సందర్భంగా హస్తకళాకారులు, చేనేత కార్మికులతో ఆత్మీయంగా మమేకమయ్యే అవకాశం లభించిందన్నారు.

పేజి 2లో ▶

## 22ఏ సంకెళ్లు తెంచిన ప్రజాప్రభుత్వం: చంద్రబాబు

● వేలాది ఎకరాల భూములకు నిషేధిత జాబితా నుండి విముక్తి
గుటుపల్లి గ్రామానికి చెందిన 897 మంది రైతులకు ఊరట
● తహసీల్దార్ కార్యాలయంలోనే ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి
● గత ప్రభుత్వ తప్పిదాలను సరిచేస్తూ రెవెన్యూ ప్రక్షాళన
● దశాబ్దాల పెండింగ్ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం



2లో

## హరీష్ రావుపై కెసిఆర్‌కు నమ్మకం లేదు

● అందుకే మంత్రి పదవికి దూరం పెట్టారు
● ఎల్‌నినోపై కార్యాచరణ చేపడతున్నాం
● సచివాలయంలో మీడియాతో మంత్రి ఉత్తమ్



2లో

## తాడిచర్ల-2 బొగ్గు గని..

**తెలంగాణకు భరోసా: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**



2లో

## పరిహారం ఇవ్వకుండా మత్స్యకారుల కుటుంబాలను వేధించిన వైసీపీ

- గత ప్రభుత్వ పెండింగ్ బకాయిలైన రూ.13.05 కోట్లను అధికారంలోకి రాగానే చెల్లించాం
- వైసీపీ హయాంలో మత్స్యకారులు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యారు
- విశాఖ తీరంలో గల్లంతైన మత్స్యకారుల కోసం యుద్ధ ప్రాతిపదికన గాలింపు చర్యలు చేపట్టాం
- రాజకీయ లబ్ధి కోసం మత్స్యకారుల సమస్యలను వాడుకోవడం జగన్‌కు తగదు
- వ్యవసాయ, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి, జూలై 9 :** మత్స్యకారుల గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా విమర్శించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో మత్స్యకారుల సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన 63 మంది మత్స్యకారుల కుటుంబాలకు చెల్లించాల్సిన పరిహారం, ఇతర పెండింగ్ బిల్లులను కూడా విడుదల చేయకుండా అన్యాయం చేశారని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పెండింగ్ బిల్లులను కూటమి ప్రభుత్వం చెల్లించి బాధిత కుటుంబాలకు న్యాయం చేసిందని తెలిపారు. అలాంటి పరిస్థితులు సృష్టించిన జగన్ ఇప్పుడు మత్స్యకారుల గురించి మాట్లాడటం, తన సొంత పత్రికలో తప్పుడు రాతలు రాయించడం విడ్డూరంగా ఉందని, విమర్శలు చేసే ముందు తన ప్రభుత్వ హయాంలో జరిగిన అన్యాయాలను ఒక్కసారి గుర్తు చేసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. మత్స్యకారుల సంక్షేమం పేరుతో ప్రచారం చేసుకున్న మాజీ సియం జగన్ ప్రభుత్వం ఆచరణలో మాత్రం వారిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. గత ప్రభుత్వం నుంచి పెండింగ్‌లో ఉన్న 63 ఎక్స్‌గ్రేషియా క్లెయిమ్‌లకు సంబంధించిన రూ.3.15 కోట్లను 2024 జూలై 8న విడుదల చేసి బాధిత కుటుంబాలకు అందజేశామని చెప్పారు. అలాగే ప్రభుత్వం లో పెండింగ్‌లో ఉన్న రూ.9.90 కోట్ల డీజిల్ (ఆయిల్) సబ్సిడీ బకాయిలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 2024 జూన్ నెలలో విడుదల చేసి మత్స్యకారులకు అందించిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మత్స్యకారులకు ఎప్పుడు అండగా ఉంటూ తగిన న్యాయం చేస్తున్నామని తెలిపారు.

పేజి 2లో ▶



## వైసీపీ ఒక మూతపడే దుకాణం: పీతల సుజాత

● జగన్ ట్రాప్‌లో దళితులు పడొద్దు
● అసత్య ప్రచారాలతో ప్రజలను మభ్యపెడుతున్నారు
● చట్టాలను అవహేళన చేస్తే గుదిబండలు అవుతాయి
● కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి శ్రమిస్తోంది
● అరాచకాలు సృష్టిస్తే ఉపా చట్టం ప్రయోగిస్తాం

2లో

## సింగరేణిలో మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలి



20 నుంచి గోదావరిఖనిలో నిరాహార దీక్షకు కవిత నిర్ణయం

2లో

# సంపాదకీయం

## ప్రతిపక్షాలకు ప్రజాస్వామ్య పాఠాలు

న్యాయవిరుద్ధంగా జరుగుతోన్న ప్రజాస్వామిక ఎన్నికలను ఎందుకు బహిష్కరించకూడదు? ఈ ప్రశ్న గుసగుసలుగా వినిపిస్తోంది. దీనిపై బహిరంగ చర్చ జరగాలి. ఆ చర్చ 'ఎన్నికలతో ఎందుకు ఇబ్బంది పడాలి?' అన్న ప్రశ్నతో ఆరంభమవ్వాలి. తులనాత్మక రాజకీయాలపై మౌలిక కృషికి ప్రసిద్ధుడైన పోలిష్--అమెరికన్ రాజనీతి శాస్త్రవేత్త ఆడమ్ ప్రెవోర్స్కి ప్రజాస్వామిక ఎన్నికలను గట్టిగా సమర్థించారు. ప్రజాస్వామ్యానికి ఆయన ఇచ్చిన నిర్వచనం సుప్రసిద్ధమయింది. 'ఎన్నికల ద్వారా ప్రభుత్వాలను ఎన్నుకోవడానికి, తొలగించడానికి వీలుండే ఒక వ్యవస్థ' అని ప్రజాస్వామ్యాన్ని ఆయన నిర్వచించారు. సుపరిపాలన, న్యాయబద్ధమైన ప్రజా ప్రాతినిధ్యం, సామాజిక సామరస్యం ప్రజాస్వామ్యంతోనే సమకూరుతాయని మనం స్వతస్సిద్ధంగా విశ్వసిస్తాం. అయితే పోటీదాయక ఎన్నికలు ఈ గుణాత్మక పరిస్థితులకు దోహదం చేయకపోవచ్చని ప్రెవోర్స్కి అంటారు. అయినప్పటికీ ఓటర్లను, నాయకులను, రాజకీయ పార్టీలను చికాకుపరిచే, ఇబ్బంది పెట్టే ప్రజాస్వామిక ఎన్నికలు విధిగా జరగాలని, అనేకానేక విభజనలు, అసమానతలతో సతమతమవుతున్న సమాజాలు అంతర్యుద్ధం దురవస్థల పాలవకుండా సామరస్య పూర్వకంగా మనుగడ సాధించేందుకు అవి విశేషంగా తోడ్పడుతాయని ఆయన నొక్కి చెప్పారు. అధికారంలో ఉన్నవారు పదవీ వైభవాన్ని కోల్పోయేందుకు అంగీకరిస్తారు, ఎన్నికలలో ఓడిపోయినవారు పరాజయాన్ని ఆమోదిస్తారు, అధికార మార్పిడి ఎన్నికల ద్వారా శాంతియుతంగా జరగడమే అందుకు కారణమని ప్రెవోర్స్కి అన్నారు. 1977 చరిత్రాత్మక లోక్‌సభ ఎన్నికలలో సంభవించిన మార్పే అందుకు నిదర్శనం.

ఎన్నికల సమగ్రత (ఎలక్టోరల్ ఇంటిగ్రిటీ) ఒక పరిమితికి మించి పతనం కానప్పుడే అధికార బదిలీ శాంతియుతంగా జరిగేందుకు ఆస్కారమున్నది. అయితే ఎన్నికల సమగ్రతను నిష్పాక్షికంగా నిర్ణయించే ప్రమాణాలు ఏమిటి? ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన 11 అంశాలపై పిప్పానోరిస్, రిచర్డ్ ఫ్రాంక్ ఫెర్రాన్ మార్టినెజ్ కోమా అనే రాజనీతి శాస్త్రవేత్తల విశ్లేషణ ఎన్నికల సమగ్రతను నిర్ధారించేందుకు తోడ్పడుతుంది. వాటిలో ఒకటి ప్రచార నిధులు. ఈ అంశం మన ఎన్నికలను ఎంతగా ప్రభావితం చేస్తుందో మరి చెప్పనవసరం లేదు. నిధుల లభ్యత విషయంలో పాలక ప్రతిపక్షాల మధ్య అసమానతలు ఎన్నికల సమగ్రతకు చేటు చేస్తున్నాయి. 2014 అనంతరం మరో మూడు అంశాల-- తటస్థ ఎన్నికల అధికారులు, పారదర్శక ఎన్నికల నిర్వహణ పద్ధతులు, మీడియా కవరేజ్-- లో మన ఎన్నికల సమగ్రత క్రమంగా ఆమోదయోగ్య స్థాయి నుంచి బాగా దిగజారిపోతోంది. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ, డీలిమిటేషన్‌తో పాటు ప్రతిపక్షాలను నిలువునా చీల్చివేయడం మొదలైన చర్యలతో మన ఎన్నికల సమగ్రత మరింతగా భ్రష్టమవుతోంది. కోట్లాది వయోజనులకు ఓటు హక్కును నిరాకరించడం, పాలకపక్షం ప్రయోజనాలకు అనుగుణంగా నియోజకవర్గాల సరిహద్దులను మార్చివేయడం ఎన్నికల సమగ్రతకు ఎలా తోడ్పడుతాయి?

భారత ప్రజాస్వామ్య ఎన్నికలు ఒకప్పుడు ఈ పురానవ భూమికి గర్వకారణంగా ఉండేవి. ఇరుగుపొరుగు దేశాలకు అసూయ పుట్టించేవి. సుదూర ప్రజాస్వామిక దేశాలకు అబ్బురం కలిగించేవి. అదంతా పాతకథ. ఇప్పుడు మన ఎన్నికల సమగ్రత కనీస ఆమోదయోగ్య స్థాయి నుంచి బాగా కిందకు జారిపోయింది. నిక్కచ్చిగా చెప్పాలంటే అధికారపక్షం తాను ఎన్నికలలో గెలిచితీరాలనుకుంటే గెలిచి తీరుతుంది. అలా గెలిచేందుకు అవసరమైన పరిస్థితులను సృష్టించుకోగలదు. ఈ కారణంగానే ప్రతిపక్ష నాయకులు మనుగడ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. తుది ఫలితం ముందుగానే నిర్ణయించబడిన ప్రజాస్వామిక పోటీలో వారు పాల్గొని తీరవల్సిందేనా? ఇదొక మంచి ప్రశ్న. ప్రజాస్వామిక పోటీ నుంచి పూర్తిగా ఉపసంహరించుకోవడం, పూర్తిస్థాయిలో ఎన్నికలను బహిష్కరించడం ఆ ప్రశ్నకు సరైన సమాధానం కాదు, కాబోదు. అటువంటి ప్రతిపాదనను మన ప్రతిపక్షాలు తిరస్కరించాలి. అందుకు మూడు సహేతుకమైన కారణాలు ఉన్నాయి.

మొదటిది ఒక నైతిక వాదన. పాలకపక్షం మోసపూరితంగా ఫలితాలను తనకు అనుకూలంగా మార్చుకుంటున్నప్పటికీ ప్రతి ఎన్నికలలోనూ పోటీ చేసి తీరాలన్న సరళమైన ప్రజాస్వామిక తర్కంకాదిది. ఎన్నికల ప్రచార నైతికతకు ప్రాధాన్యమిచ్చే వాదన అది. పార్టీల పరస్పర విమర్శలు వాస్తవాల ఆధారంగా ఉండడం, వ్యక్తిగత దూషణలకు పాల్పడకపోవడం, సమాజంలో శాంతి సామరస్యాలను కాపాడడం మొదలైనవి ఎన్నికల ప్రచారంలో విధిగా అనుసరించాల్సిన కనీస నియమాలు. ప్రజాస్వామిక నిబద్ధత ఆ నైతిక పద్ధతులను అనుసరించాల్సిన ఆవశ్యకతను నిర్దేశిస్తుంది. ఎన్నికల ఫలితాలను తారుమారు చేస్తున్నారని ప్రతిపక్షాలు విశ్వసిస్తుంటే ఆ వాస్తవాన్ని ప్రజలూ పూర్తిగా నమ్మేలా చేయడం వాటి విధ్యుక్త ధర్మం. గత సార్వత్రిక ఎన్నికలలోను, ఆ తరువాత వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలోను 'ఓట్ చోరీ' జరిగిందని కాంగ్రెస్ పార్టీ నెత్తీ నోరు కొట్టుకుని ఆందోళన చేస్తోంది. కాంగ్రెస్ వాదనలపై ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. అంతమాత్రాన సామాన్య ఓటర్లు ఆ 'ఓట్ చోరీ' అభియోగాన్ని ఆమోదిస్తున్నారనే నిర్ణయానికి రావడం తొందరపాటే అవుతుంది. ఎటూ పాలకులకే అనుకూలంగా వ్యవహరించే జన మాధ్యమాల తీరుతెన్నుల మూలంగా ఎన్నికలలో చోటు చేసుకుంటున్న అక్రమాలపై ప్రజల అవగాహన అరకొరగా మాత్రమే ఉంటోంది. ఈ పరిస్థితి నిరుత్సాహం కలిగిస్తున్నప్పటికీ ఓటర్లు స్వయంగా ఎన్నికల్లో నిష్పాక్షికత, పారదర్శకతను డిమాండ్ చేసే పరిణత స్థాయికి ప్రజాభిప్రాయాన్ని నిర్మించడం ప్రతిపక్షాల బాధ్యత. విపక్షాలకు ప్రజాస్వామిక నైతికత నిర్దేశిస్తున్న కర్తవ్యమది.

రెండో వాదన వ్యూహాత్మకమైనది.. ఎన్నికల నిర్వహణ తీరుతెన్నులు న్యాయవిరుద్ధంగా ఉన్నప్పటికీ ఆ ప్రజాస్వామిక ప్రక్రియలో పాల్గొనడమే వివేకవంతమవుతుంది. ఎన్నికలను బహిష్కరించడం బాధ్యతాయుతమైన చర్య కాబోదు. ప్రపంచ దేశాల అనుభవం ఈ విషయాన్ని స్పష్టం చేసింది. ఎన్నికల బహిష్కరణ అనేది పోలింగ్‌లో పాల్గొనే ఓటర్ల సంఖ్యను అత్యధిక స్థాయిలో తగ్గించి తీరాలి. లేని పక్షంలో నిరంకుశ పాలకులకు వ్యతిరేకంగా ఉద్దేశించిన బహిష్కరణ వ్యూహం నిష్ఫలమవుతుంది. అంతేకాదు, ప్రజలు తమను ఆమోదించరనే భయ సంకోచాలతోనే ప్రతిపక్షాలు ఎన్నికలలో పాల్గొనడం లేదని పాలకులు ఆరోపించేందుకు ఆ వ్యర్థ వ్యూహం ఆస్కారమిస్తుంది. చెప్పవచ్చినదేమిటంటే ఎన్నికలలో పాల్గొనడమనేది ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు అనేక అవకాశాలను కల్పిస్తుంది. విపక్షాలు ఎట్టి పరిస్థితులలోను వాటిని జారవిడుచుకోకూడదు. తమ పాలన చట్టబద్ధమైనదని ప్రపంచానికి చెప్పుకోవడానికై నిరంకుశ పాలకులు ప్రతిపక్షాల పట్ల ఔదార్యం చూపడం కద్దు.

## తాడిచర్ల-2 బొగ్గు గని..

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణ బిడ్డగా తాడిచర్ల-2 బొగ్గు గని కోసం తాను కృషి చేస్తే అభినందించాల్సింది పోయి విమర్శలు చేస్తున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఆ విమర్శలను సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విజ్ఞతకే వదిలేస్తున్నట్లు చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో సింగరేణి కార్మికులకు రూ.30వేల కోట్ల బకాయిలు పెట్టారని.. ఆ పార్టీకి తనను విమర్శించే నైతిక హక్కు లేదన్నారు.

"రాష్ట్రానికి బొగ్గు బ్లాక్ తేవడం తప్పా?బీఆర్ఎస్ హయాంలో రెండు కోల్ బ్లాక్స్‌ను ప్రైవేటు వాళ్లకు అప్పగించారు. బొగ్గు గని వేలం పాటను మోదీ తీసుకురాలేదు.. సుప్రీంకోర్టు తెచ్చింది. సింగరేణికి తాడిచర్ల-2 బ్లాక్‌ను కేంద్రం కేటాయించింది. ఇటీవల కాలంలో సింగరేణి బొగ్గులో నాణ్యతా లోపముంది. మంచి గనులు లేకపోవడం వల్ల నాణ్యమైన బొగ్గు లభించడం లేదు. సింగరేణికి చేయూత అందించాలని మోదీని అనేకసార్లు కలిసి కోరాను. సింగరేణికి 45 ఏళ్లపాటు తాడిచర్ల-2 అందుబాటులో ఉంటుంది. ఇది తెలంగాణకు భరోసా. అత్యంత నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి కానుంది. భవిష్యత్తులో విద్యుత్ సమస్యలు రాకూడదని ఈ గని కేటాయించారు. రాజకీయాలకు అతీతంగా సింగరేణి కార్మికులకు అండగా ఉండాలి" అని కిషన్‌రెడ్డి అన్నారు.

## పరిహారం ఇవ్వకుండా మత్స్యకారుల కుటుంబాలను వేధించిన వైసీపీ

మొదటి పేజీ తరువాయి

గత ప్రభుత్వం లాగా ఎటువంటి వైఫల్యాలు లేకుండా వారికి సంక్షేమ పథకాలను తూచా తప్పకుండా అందజేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి చెందుతుందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఇటీవల విశాఖపట్నం తీరంలో గల్లంతైన మత్స్యకారుల ఆచూకీ కోసం ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన విస్తృత గాలింపు చర్యలు చేపట్టిందన్నారు. భారత కోస్ట్ గార్డ్, భారత నౌకాదళం, కోస్టల్ సెక్యూరిటీ పోలీసులు, విశాఖపట్నం పోర్టు అథారిటీతో పాటు సంబంధిత అన్ని సంస్థల సమన్వయంతో నిరంతర గాలింపు కొనసాగించామని తెలిపారు. మత్స్యకారులు గల్లంతైన సమాచారం ప్రభుత్వానికి ఆలస్యంగా అందినప్పటికీ విషయం తెలిసిన వెంటనే యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి అత్యవసర చర్యలు ప్రారంభించామని చెప్పారు. అలాగే సాంకేతిక లోపం కారణంగా ఒడిశా తీరానికి సమీపంలో సముద్ర మధ్యలో చిక్కుకుపోయిన 10 మంది ఆంధ్రప్రదేశ్ మత్స్యకారులను ప్రభుత్వం అత్యంత వేగంగా స్పందించి సురక్షితంగా రక్షించిందని మంత్రి తెలిపారు. ఒడిశా ప్రభుత్వ అధికారులతో నేరుగా సమన్వయం చేసి సంబంధిత యంత్రాంగాన్ని రంగంలోకి దింపడం ద్వారా మత్స్యకారులను సురక్షితంగా ఒడ్డుకు చేర్చడమే కాకుండా, వారికి అవసరమైన వైద్య సహాయం అందించి అనంతరం క్షేమంగా విశాఖపట్నానికి తరలించామని వెల్లడించారు. మత్స్యకారుల ప్రాణాల రక్షణ కోసం ప్రభుత్వం నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తుంటే, అలాంటి సమయంలో కూడా రెడ్డి ఈ అంశాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం బాధాకరమని మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. మత్స్యకారులకు భరోసా కల్పించాల్సిన సమయంలో వారిని రెచ్చగొట్టే విధంగా వ్యవహరించటం పూర్తిగా బాధ్యతారాహిత్యమన్నారు.గత ప్రభుత్వం హయాంలో ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని ప్రచారం చేసుకుందని, కానీ క్షేత్రస్థాయిలో ఆ సాయం సకాలంలో అందక బాధిత కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడ్డాయని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో సముద్ర వేటకు వెళ్లి ఎంతమంది మత్స్యకారులు ప్రాణాలు కోల్పోయారనే విషయంపై ఇప్పటివరకు ఒక అధికారిక శ్వేతపత్రం కూడా విడుదల చేయలేదని మంత్రి ప్రశ్నించారు. మత్స్యకారుల ఓట్ల కోసం 'భరోసా' పేరుతో ప్రచారం చేసిన గత పాలకులు వేటలో మరణించిన మత్స్యకారుల ఖచ్చితమైన సంఖ్యను ప్రజలకు ఎందుకు వెల్లడించలేదని నిలదీశారు. ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం ఇస్తామని వైసీపీ ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, వచ్చిన క్లెయిమ్‌లలో అనేక దరఖాస్తులను బడ్జెట్ లేదనే కారణంతో సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉంచిందని మంత్రి విమర్శించారు. మొదటి రెండేళ్లలో వచ్చిన 116 క్లెయిమ్‌లలో 52 క్లెయిమ్‌లను సుదీర్ఘకాలం పరిష్కరించకుండా వదిలేసిన విషయాన్ని గుర్తు చేశారు. సముద్ర తీర ప్రాంతాల్లో కనీస భద్రతా చర్యలు కల్పించడంలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మంత్రి ఆరోపించారు. రిప్ కరెంట్లు, పాత బోట్ల కారణంగా ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల్లో అనేక ప్రమాదాలు జరిగినప్పటికీ, వాటి పూర్తి వివరాలను ప్రజలకు వెల్లడించలేదన్నారు. మరణాల సంఖ్య బయటపడితే ప్రభుత్వ వైఫల్యం బహిర్గతమవుతుందనే భయంతో అధికారిక సమాచారాన్ని ప్రజల ముందుకు తీసుకురాలేదని మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. మత్స్యకారుల కష్టాలను రాజకీయ ప్రచారానికి మాత్రమే పరిమితం చేసిన వైసీపీ ప్రభుత్వం, వారి సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైందని మంత్రి విమర్శించారు. కూటమి ప్రభుత్వం మాత్రం మాటలకే పరిమితం కాకుండా మత్స్యకార కుటుంబాలకు నేరుగా ప్రయోజనం చేకూరే నిర్ణయాలు తీసుకుంటూ వారి సంక్షేమానికి అండగా నిలుస్తోందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

## హరీష్ రావుపై కెసిఆర్‌కు నమ్మకం లేదు

మొదటి పేజీ తరువాయి

ఇరిగేషన్‌లో హరీశ్‌రావు నిష్ణాతుడైతే వాళ్ల మామ కేసీఆర్ ఆయనను మంత్రి పదవి నుంచి మొదట్లో ఎందుకు తొలగించారని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. హరీశ్‌రావుపై కేసీఆర్‌కు నమ్మకం లేకనే మంత్రి పదవి నుంచి తీసేశారని విమర్శించారు. ఈ మేరకు మాజీ మంత్రి హరీశ్‌రావుకి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. గురువారం సచివాలయంలో మీడియాతో మంత్రి ఉత్తమ్ చిట్‌చాట్ చేశారు.మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో వచ్చే వేసవి వరకు రిపేర్లు పూర్తి అవుతాయని తెలిపారు. బ్యారేజీలో డ్యామేజీల మరమ్మతులు చేయడానికి తాము చిత్తశుద్ధితో పని చేస్తున్నామని స్పష్టం చేశారు. హరీశ్‌రావు తనకు మంత్రి పదవి ఇవ్వాలని అంటున్నారని.. కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి చెప్పినట్లుగా హరీశ్‌రావు తమ పార్టీలో చేరుతారా? అని ప్రశ్నించారు. హరీశ్‌రావు వ్యాఖ్యలపై సరైన సమయంలో సవివరంగా తాము సమాధానం చెబుతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఇకపోతే ఎల్‌నినో ప్రభావంపై రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఉన్నతస్థాయి సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా జిల్లాల వారీగా కార్యాచరణకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. ప్రతి పరిస్థితినీ ప్రభుత్వం పర్యవేక్షిస్తోందన్నారు. గ్రామసభల ద్వారా ఎల్‌నినోపై చైతన్యం కల్పిస్తామన్నారు. శాస్త్రవేత్తల సూచనలతో పంటల ఎంపిక చేసుకోవాలని, ప్రతి రైతుకు సాంకేతిక సలహాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. రిజర్వాయర్ల నీటి లభ్యతపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు మంత్రి తెలిపారు. సాగునీటి వినియోగం శాస్త్రీయంగా నిర్వహిస్తామన్నారు. ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. ప్రతి జిల్లాలో నిరంతరం సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.

వదంతులను నమ్మొద్దని.. అధికారుల సూచనలు పాటించాలని రైతులకు సూచించారు. ఎల్‌నినో సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పిస్తామన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యం అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశానికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వర్చువల్‌గా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు.

## 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్స్ ఆర్థిక వ్యవస్థ

మొదటి పేజీ తరువాయి

గతంలోనూ రంగారెడ్డి జిల్లా ప్రజల త్యాగాల వల్లే ఓఆర్ఆర్, పరిశ్రమలు వచ్చాయన్నారు. అత్యంత నివాస అనుకూల నగరాల జాబితాలో హైదరాబాద్ ముందుంటుంది. అయినప్పటికీ హైదరాబాద్‌ను కూడా కాలుష్య సమస్య వేధిస్తోంది. 1.34 కోట్ల మంది ఓఆర్ఆర్ లోపల నివసిస్తున్నారు. ఓఆర్ఆర్ లోపలున్న పరిశ్రమలను ఓఆర్ఆర్ వెలుపలకు తరలించాలని నిర్ణయించాం. పెరి అర్బన్ రీజియన్‌లో ప్రత్యేక మాన్యుఫ్యాక్చరింగ్ జోన్లు ఏర్పాటుచేస్తున్నామని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, ఉపాధి అవకాశాలపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. రాజకీయంగా ఎన్ని ఆరోపణలు వచ్చినా తమ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధినే లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందని సీఎం అన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయాలు ఉంటాయని, ప్రస్తుతం రాష్ట్ర అభివృద్ధికి అందరూ సహకరించాలని ప్రతిపక్షాలను కోరారు. అధికారం కోల్పోయిన బాధ ఉన్నా అభివృద్ధిని అడ్డుకోవద్దని, తమ ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యం, బెంగళూరు, చెన్నై వంటి నగరాల్లో ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని పేర్కొన్న సీఎం.. అలాంటి పరిస్థితులు హైదరాబాద్‌లో రాకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేస్తున్నామని చెప్పారు. అందుకే ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న సుమారు 2,100 చ.కి.మీ. ప్రాంతాన్ని ఏరియాగా అభివృద్ధి చేయాలని నిర్ణయించామని తెలిపారు. అలాగే రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్ ప్రాంతాలుగా విభజించి సమతుల అభివృద్ధి సాధించే దిశగా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించిందని వెల్లడించారు. దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ 10శాతం వాటా సాధించేలా ప్రణాళికలు అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రజల సహకారంతో 2034 నాటికి రాష్ట్రాన్ని1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. ప్రపంచ స్థాయి పెట్టుబడులను ఆకర్షించాలంటే మెరుగైన మౌలిక సదుపాయాలు అవసరమని సీఎం అభిప్రాయ పడ్డారు. యువతకు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు అందించేందుకు అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లు, స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీతారాంపూర్‌లో సోలార్ మాడ్యూల్ తయారీ యూనిట్ ప్రారంభం కావడం సంతోషకరమని పేర్కొన్న సీఎం.. ఈ ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన కుటుంబాలకు ఇంటి పట్టాలు ఇవ్వడంతో పాటు ఉపాధి కోసం వ్యాపార సముదాయాలు నిర్మించి అందించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. రంగారెడ్డి జిల్లా రైతులు చేసిన త్యాగాల వల్లే ఈ అభివృద్ధి సాధ్యమైందని సీఎం కొనియాడారు. చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అలాగే బుద్వేల్ నుంచి కొడంగల్ వరకు 100 మీటర్ల వెడల్పుతో రహదారి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. సీతారాంపూర్‌లో నిర్మిస్తున్న ఆలయ ప్రారంభోత్సవానికి త్వరలో మరోసారి వస్తానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

## 22ఏ సంకెళ్లు తెంచిన ప్రజాప్రభుత్వం: చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

**బనగానపల్లె, జూలై 09 :**

నంద్యాల జిల్లా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వేలాది ఎకరాల భూములను 22ఏ నిషేధిత జాబితా నుండి విముక్తి కల్పించి రైతులకు ఊరట కలిగించారు. బనగానపల్లెలో జరిగిన 'మీ భూమి మీ హక్కు' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, అక్కడిక్కడే తహసీల్దార్ కార్యాలయంలో ప్రక్రియ పూర్తి చేయించి రైతులకు ఉత్తర్వులు అందజేసి మాట్లాడారు.

**అక్కడిక్కడే ఆన్‌లైన్ ప్రక్రియ**

మూడు నెలల క్రితం డోన్ పర్యటనలో బేతంచర్ల మండలం గుటుపల్లి రైతులు తమ భూములను 22ఏ జాబితాలో చేర్చారని ఇచ్చిన అర్జీపై ముఖ్యమంత్రి తక్షణమే స్పందించారు. బనగానపల్లె తహసీల్దార్ కార్యాలయానికి అధికారులను పిలిపించి, జిల్లా కలెక్టర్ ద్వారా ఉత్తర్వులు ఇప్పించి, జిల్లా రిజిస్ట్రార్‌తో ఆన్‌లైన్ తొలగింపు ప్రక్రియను అక్కడిక్కడే పూర్తి చేయించామని తెలిపారు.

**వేలాది ఎకరాలకు విముక్తి**

ఈ నిర్ణయంతో గుటుపల్లి గ్రామానికి చెందిన 897 మంది రైతులకు చెందిన 2,074 ఎకరాల భూములకు 22ఏ నుండి విముక్తి లభించిందని చంద్రబాబు పేర్కొన్నారు. దీంతో పాటు బనగానపల్లెకు చెందిన 23 మంది రైతులకు సంబంధించిన 101 ఎకరాల చుక్కల భూములను కూడా నిషేధిత జాబితా నుండి తప్పించామని వివరించారు. భూ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని స్పష్టం చేశారు.

**రెవెన్యూ ప్రక్షాళన**

గత 2019-24 ప్రభుత్వ తప్పిదాల వల్ల భూములు తమ పేరుపై ఉన్నా రైతులు అమ్ముకోలేక, రుణాలు పొందలేక ఇబ్బందులు పడ్డారని ముఖ్యమంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెవెన్యూ ప్రక్షాళన చేపట్టిందని, తిరుమల తిరుపతి దేవస్థానం ప్రాంతాలైన శెట్టిపల్లి, వట్టిచెరుకూరు, కంగుంది తరహాలోనే దశాబ్దాలుగా ఉన్న పెండింగ్ భూ సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు.

## వైసీపీ ఒక మూతపడే దుకాణం: పీతల సుజాత

మొదటి పేజీ తరువాయి

**మంగళగిరి, జూలై 09 :**

వైసీపీ మూసేసే దుకాణంలా మారిపోయిందని టీడీపీ జాతీయ ఉపాధ్యక్షురాలు పీతల సుజాత విమర్శించారు. మంగళగిరి ఎన్టీఆర్ భవన్‌లో ఆమె మాట్లాడుతూ, జగన్ మోహన్ రెడ్డి మెప్పు కోసం ఆ పార్టీ నేతలు రోజుకో అబద్ధం చెప్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. ఎన్ని కుట్రలు చేసినా వైసీపీ మళ్లీ తెరుచుకోదని తెలిపారు.

**చట్టాల అవహేళన**

దేశ భద్రతా చట్టమైన ఉపాను కొడాలి నాని ఇడ్లీ, ఉప్మాతో పోల్చడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. చట్టాలను అవహేళన చేస్తున్న వైసీపీ నేతల మెడకు రేపు అవే గుదిబండలుగా మారబోతున్నాయని హెచ్చరించారు.

**కూటమి పాలన సంక్షేమం**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ అంకితభావంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. వైసీపీ నేతలు మాత్రం ఇంకా కులాల మధ్య చిచ్చు పెట్టే నీచ రాజకీయాలకే పరిమితమయ్యారని విమర్శించారు.

**దళితులపై అరాచకాలు**

గత వైసీపీ హయాంలో దళితులు, మహిళలపై తీవ్ర అరాచకాలు జరిగాయని పీతల సుజాత ఆరోపించారు. సోషల్ మీడియా వేదికగా అశాంతి సృష్టించాలని చూస్తే ఉపా వంటి కఠిన చట్టాలను ప్రయోగించడానికి కూటమి ప్రభుత్వం వెనకాడదని స్పష్టం చేశారు.

## కళాకారుల ఆరోగ్యం, సంక్షేమం కూడా ముఖ్యమే

మొదటి పేజీ తరువాయి

వారి అసాధారణ నైపుణ్యం, అపారమైన ఓర్పు, వృత్తిపట్ల ఉన్న అంకితభావం ఎంతో ఆకట్టుకున్నాయన్నారు. ఏళ్ల తరబడి కష్టపడి పనిచేస్తున్న కళాకారులు వెన్ను, మెడ, కీళ్ల నొప్పులు, కంటి సమస్యలు, శ్వాస సంబంధిత ఇబ్బందులు వంటి అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను తమ చేతుల మీద మోస్తున్న కళాకారుల ఆరోగ్యాన్ని కాపాడటం కూటమి ప్రభుత్వ బాధ్యత అని బలంగా విశ్వసిస్తున్నట్లు చెప్పారు.కళాకారుల సమస్యలను తెలుసుకున్న వెంటనే సంబంధిత అధికారులను ఆదేశించి రాష్ట్రంలోని వివిధ హస్తకళా, చేనేత కళాకారుల క్లస్టర్లలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని డిప్యూటీ సీఎం వెల్లడించారు. తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి కలంకారీ కళాకారులు, పశ్చిమ గోదావరి జిల్లాలోని సీతారాంపురం క్రోషే లేస్ కళాకారుల కోసం నిన్న(జులై 8న) వైద్య శిబిరాలు విజయవంతంగా నిర్వహించినట్లు పవన్ చెప్పారు. ఈరోజు(గురువారం)జులై 9న ఎన్టీఆర్ జిల్లాలోని కొండపల్లి బొమ్మల కళాకారులు, కాకినాడ జిల్లాలోని ఉప్పాడ చేనేత కార్మికులు, కడప జిల్లాలోని మాధవరం చేనేత కార్మికులు, అనంతపురం జిల్లాలోని యాడికి చేనేత కార్మికుల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ÷ఎలై 10న విజయనగరం జిల్లాలోని బొబ్బిలి వీణ కళాకారులు, అనకాపల్లి జిల్లాలోని ఎటికొప్పాక కళాకారులు, ఏలూరు జిల్లాలోని హ్యాండ్ నాటెడ్ వూలెన్ పైల్ కార్పెట్ కళాకారులు, మదనపల్లె చేనేత కార్మికుల కోసం వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అలాగే, జులై 11న సత్యసాయి జిల్లాలోని ధర్మవరం చేనేత కార్మికులు, శ్రీకాకుళం జిల్లాలోని బుడితి ఇత్తడి కళాకారులు, కృష్ణా జిల్లాలోని పెడన బ్లాక్ కలంకారీ కళాకారులు, తిరుపతి జిల్లాలోని చెక్క శిల్ప కళాకారుల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

ఎపీలోని మరిన్ని హస్తకళా, చేనేత కళాకారుల క్లస్టర్లలో ఇదే తరహాలో వైద్య శిబిరాలను దశలవారీగా కొనసాగిస్తామని పవన్ చెప్పారు. ఈ శిబిరాల ద్వారా సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు అవసరమైన చోట నిపుణుల వైద్య సేవలు, నిర్ధారణ పరీక్షలు, తదుపరి చికిత్సకు అవసరమైన మార్గదర్శకత్వం అందించనున్నట్లు తెలిపారు. ప్రతి హస్తకళాకారుడు, ప్రతి చేనేత కార్మికుడు ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 'కళను గౌరవించడం అంటే కళాకారుడి శ్రమను గౌరవించడం. కళాకారుడి శ్రమను గౌరవించడం అంటే ఆయన ఆరోగ్యాన్ని కాపాడటం. కళాకారులు ఆరోగ్యంగా ఉంటేనే మన సంప్రదాయాలు, వారసత్వం భావితరాలకు సజీవంగా నిలుస్తాయి. కళను కాపాడాలంటే.. ముందు కళాకారుడిని కాపాడాలి' అని ఎక్స్‌లో పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## సింగరేణిలో మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలి

మొదటి పేజీ తరువాయి

భద్రాద్రికొత్తగూడెం,జూలై9: తెలంగాణ రాష్ట్ర సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఏరియాలోని పీవీకే5 భూగర్భగనిని సందర్శించారు. గని ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. 'సింగరేణిలో మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ నెల 20 నుంచి గోదావరిఖనిలో నిరాహార దీక్ష చేపడతాం. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సింగరేణికి రావాల్సిన బకాయిలను తక్షణమే చెల్లించాలి. కార్మికుల పట్ల చిత్తశుద్ధి ఉంటే కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు రాష్ట్ర శాసన సభలో నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా తీర్మానం చేయించాలి. కార్మికులకు హెచ్ఎంఎస్ ఎప్పుడూ అండగా ఉంటుంది. కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాల్సి ఉండగా.. నామమాత్రపు జీతాలు ఇస్తున్నారని కవిత మండిపడ్డారు.

# గ్రామాల అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళికతో కృషి చేయాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 9, 2026:**





గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధికి గ్రామ సర్పంచ్ లు స్థానిక అవసరాలను గుర్తించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని క్యాతనపల్లి పరిధిలోని అమ్మ గార్డెన్స్ లో గ్రామ సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులకు ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ గ్రామ స్థాయిలో చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో సర్పంచ్ లు, వార్డు సభ్యుల భాగస్వామ్యం అత్యంత కీలకమని తెలిపారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను అందుబాటులో ఉన్న వనరులతో పరిష్కరించే విధంగా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ పంచాయతీలకు లభించే 15వ, 16వ ఆర్థిక సంఘం నిధులు, రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు, సాధారణ నిధులు, పన్నుల ద్వారా వచ్చే ఆదాయం, వి బి జి రామ్ జీ పథకం తదితర వనరులను సమర్థవంతంగా వినియోగించి గ్రామాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో పెరుగుతున్న వీధి కుక్కల సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు జంతు పునరుత్పత్తి నియంత్రణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, పశువైద్య శాఖ ద్వారా శస్త్రచికిత్సలు, యాంటీ రేబిస్ టీకాలు ఉచితంగా అందుబాటులో ఉంటాయని, గ్రామ పంచాయతీలు కుక్కలను పట్టుకోవడం, సంరక్షణ వంటి అంశాలపై దృష్టి సారించి సమస్య పరిష్కరించాలని తెలిపారు. మురుగునీటి వ్యవస్థలు, ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ హాళ్లు, త్రాగునీటి సరఫరా, సౌర విద్యుత్ దీపాల ఏర్పాటు వంటి పనులకు ప్రభుత్వ పథకాలలో ప్రత్యేక నిధులు అందుబాటులో ఉన్నాయని, ఆయా పథకాల మార్గదర్శకాల ప్రకారం ప్రతిపాదనలు రూపొందించి అమలు చేయాలని తెలిపారు. ఉపాధి హామీ, విబి జి రామ్ జీ పథకాల క్రింద చేపట్టిన పనులకు చెల్లింపులు నిర్ణీత గడువులో జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. పనులు పూర్తయిన వెంటనే బిల్లులు, యుటిలైజేషన్ సర్టిఫికెట్లు, సకాలంలో సమర్పించాలని తెలిపారు. గ్రామ పంచాయతీ నిధులను ప్రజా ప్రయోజనాల కోసమే వినియోగించాలని, నిధుల దుర్వినియోగం, మళ్లింపు జరిగినట్లయితే సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం, మహిళా సంఘాల భవనాలు, ఇతర ప్రాధాన్యత కలిగిన మౌలిక వసతుల నిర్మాణానికి అవసరమైన భూమి, పరిపాలనా అనుమతులు జిల్లా యంత్రాంగం నుంచి అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు. 5 ఎకరాల లోపు భూమి కలిగిన రైతులకు కూరగాయల సాగు కోసం పందిళ్ల ఏర్పాటు, బీటీ రహదారులు, మ్యాజిక్ డ్రైన్లు, సౌర విద్యుత్ ఆధారిత వీధి దీపాలు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను గ్రామాలలో చేపట్టే అవకాశం ఉందని తెలిపారు. జిల్లా యంత్రాంగం నుంచి అవసరమైన సహకారం అందిస్తామని, అభివృద్ధి కార్యక్రమాల్లో సర్పంచ్ లు చొరవ తీసుకుని గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 9, 2026:**





ప్రభుత్వ అధికారులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని బెల్లంపల్లి మండలం తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి హాజరు పట్టికలు, కార్యాలయ రికార్డులు, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ వివరాల నమోదు అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రభుత్వం అధికారులు, సిబ్బంది విదుల పట్ల సమయపాలన పాటించాలని, వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలతో జవాబుదారీగా వ్యవహరించాలని తెలిపారు. ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలని, ఈ నెల 24వ తేదీ లోగా ప్రక్రియ పూర్తి చేసే విధంగా పనులు వేగవంతం చేయాలని తెలిపారు. ఓటర్ల నుండి సేకరించిన ఎన్యుమరేషన్ ఫారాలలో పొందుపరిచిన సమాచారాన్ని బి.ఎల్.ఓ. యాప్ లో స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. వివిధ ధ్రువపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులుగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించి సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి భూభారతి వివరాలను పరిశీలించారు. వివిధ భూ సమస్యలపై భూభారతి రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు.

అనంతరం నెన్నెల మండలం ఆవడం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మండల తహసిల్దార్ శ్రీనివాస్ తో కలిసి సందర్శించి తరగతి గదులు, మధ్యాహ్న భోజనం పథకం అమలు, సైన్స్ వేర్ నిర్వహణ, రిజిస్టర్లను పరిశీలించారు. అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ, విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, భోజనశాల, అదనపు గదులు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల జిల్లా విద్యారంగంలో దేశంలో, రాష్ట్రంలో ఉన్నత స్థానాలలో నిలిచిందని, జిల్లాలో దాదాపు 320 మంది ఉపాధ్యాయులను నియమించడం జరిగిందని, అడ్మిషన్లలో జిల్లా మొదటి స్థానంలో ఉందని తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ విద్యా సంవత్సరంలో 3 శాతం విద్యార్థుల సంఖ్య పెరిగిందని, ఒక గుర్తింపు ద్వారా 75 శాతం హాజరు నమోదు అవుతుందని తెలిపారు. జిల్లాలో 700 లకు పైగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, ఈ పాఠశాలలలో దాదాపు 44 వేల మంది విద్యార్థులు చదువుతున్నారని, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో సకల సౌకర్యాలతో విద్యార్థులకు విద్యా అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో విద్యారంగంలో 150 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని, ఇందులో సి.ఎస్.ఆర్. 80 కోట్ల రూపాయలు, ఈ.జి.ఎస్. 20 కోట్ల రూపాయలు, సమగ్ర శిక్ష 11 కోట్ల రూపాయలు, నాబార్డు 6 కోట్ల రూపాయలు, ప్రధానమంత్రి జన్ మన్ 3 కోట్ల రూపాయలు, ప్రధానమంత్రి జుగా 3 కోట్ల రూపాయలతో పాటు ప్రభుత్వ నిధులతో పాఠశాలల అభివృద్ధి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. హరే రామ హరే కృష్ణ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను కల్పిస్తున్న సౌకర్యాలతో పాఠశాలలలో అడ్మిషన్లు అడుగుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేద మహిళల ఆర్థిక అభ్యున్నతి కై..స్త్రీ నిధి క్రెడిట్ ప్లాన్ మీద ప్రత్యేక దృష్టి పెట్టాలి.

**•వేగవంతం గా లోన్ రికవరీ**

**• జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.**

**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూలై.9**



మహబూబాబాద్ లో స్త్రీ నిధి క్రెడిట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ పనితీరు, ఆర్థిక ప్రణాళికలు రుణాల పంపిణీ మీద జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ గురువారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హల్ లో రివ్యూ నిర్వహించారు ముందుగా...స్త్రీ నిధి క్రెడిట్ ప్లాన్ మీద రివ్యూ చేస్తూ... స్త్రీ నిధి రుణాలకు సంబందించి...ఎస్.హెచ్.జి సంఘాలు లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఎస్ హెచ్ జి లో కొత్త సభ్యులను చేర్చుకోవాలని పొదుపులు చేసుకుని ఋణ అర్హత సాధించాలని ....వారంలో రెండు రోజులు రికవరీ డే గా పెట్టుకోని జిల్లా లో ఎన్. పి.ఏ లేకుండా స్త్రీ నిధి లో బకాయిలను సక్రమంగా చెల్లించి పరపతి సాధించాలని కోరారు. సామాజిక పెట్టిబడి నిధి లో ఎలాంటి ద్యూ లేకుండా అధికారులు లోపాలను సరిచేసి ఎక్కడా నిర్లక్ష్యానికి తావు లేకుండ చూడాలన్నారు.క్లస్టర్ స్థాయి లో, మండల లెవల్ లో మీటింగ్ పెట్టుకోని లోన్ రికవరీ మీద రివ్యూ చేయాలన్నారు. నిధులను దుర్వినియోగం చేసినట్లు.. .సోషల్ అడిట్ లో తెలీతే .. అట్టి వారికి నోటిస్ లు ఇచ్చి 15 రోజుల లోగ లోన్ రికవరీ చేయాలన్నారు. స్త్రీ నిధి సురక్ష ,లోన్ భీమా, ప్రమాద భీమా కి సంబందించిన పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలన్నారు.డిజిటల్ పేమెంట్ ను సద్వినియోగం చేసుకుని స్త్రీ నిధి లో లోన్ తీసుకున్న సభ్యురాలు వారి యొక్క నెలవారీ వాయిదాలను నేరుగా స్త్రీ నిధికి చెల్లించేలా మన స్త్రీ నిధి యాప్ పి ఓ ఎస్ పరికరాల ద్వారా , బేబీ పిఎస్ (ఫోన్ పే ,గూగుల్ పే , పే.టీఎం మరియు పోస్ట్ ఆఫీస్ ద్వారా చెల్లించాలని దీని ద్వారా మోసాలకు తావు ఉండదు అని తెలిపారు.స్త్రీ నిధి ద్వారా 30 గ్రామాలలో నడుపబడుతున్న.ఎ ఎస్ బి ఐ మినీ బ్యాంక్ సెంటర్స్ లలో బ్యాంకు , స్త్రీ నిధి వాయిదాలు చెల్లింపులు మరియు మీ సేవ ,సేవలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.స్త్రీ నిధి క్రెడిట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ ద్వారా పాడి పశువుల ,చేపల, గొర్రెల, మేకల మరియు పౌల్ట్రీ (కోళ్ల) పెంపకం యూనిట్లను ప్రోత్సహించడం, విభిన్నంగా ఆలోచించి వాటి అమలుకు రూపొందించాలని అన్నారు. పాడి పశువులు ,చేపలు, కోళ్లు, లేదా గొర్రెల విక్రయం ద్వారా స్థిరమైన ఉపాధి ఆదాయం, వ్యాపార నిర్వహణపై మహిళలకు సంపూర్ణ అవగాహన ఎస్.హెచ్.జి ల సభ్యులకు అవగాహన కల్పించాలని మరియు ఇలాంటి కొత్త జీవనోపాదులకు స్త్రీ నిధి మరియు బ్యాంకు లింకేజీ ద్వారా ఋణ సౌకర్యం ఉంటుందని తెలిపారు.ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఏ మధుసూధనరాజు, స్త్రీ నిధి రీజనల్ మేనేజర్ ఎస్. మధుసూదన్, పశుసంవర్ధక శాఖ అధికారి కిరణ్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, మెప్మా పి.డి. విజయ, స్త్రీ నిధి మేనేజర్ మారుతి, అసిస్టెంట్ మేనేజర్ వెన్నెల, నాగమణి, శ్రీలత, సంధ్య,స్త్రీ నిధి డైరెక్టర్ భద్రమ్మ , జిల్లా సమైక్య ,మండల సమైక్య అధ్యక్షులు , మండలాల ఏ పి ఎం లు, తదితరులు పాల్గొన్నారు.

# రాజస్థాన్ లోని శ్రీ గంగానగర్ లో మైనర్ బాలిక మీద సామూహిక అత్యాచారం జరిపిన మానవ మృగాలను కఠినంగా శిక్షించాలి

**•తెలంగాణ గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూలై 9**



మహబూబాబాద్ జిల్లాలో మానవత్వానికి మంటగలిపే ఈ ఘటన సభ్య సమాజం సిగ్గుతో తలవంచేలా జరిగిన ఘటన ఎటు పోతుంది సమాజం ఇది అమానుష చర్య మహిళా చట్టాలు ఫోక్సో చట్టాలు ఉన్నాగాని వాటిని పాలకులు సరిగా అమలు చెయ్యకపోవడం వల్ల ఇలాంటి ఘటనలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి, రాజస్థాన్లోని శ్రీ గంగానగర్లో నిరుపేద బాలిక పాఠశాల వెళ్లి ఆటోలో వస్తుండగా ఆటోవాడు ఆ మైనర్ బాలికను తీసుకెళ్లి లాడ్జిలో అమ్మేయడం ఆమెపై ఐదు రోజులు సామూహిక అత్యాచారం చేస్తూ లాడ్జిలను మారుస్తూ నిరుపేద మైనర్ బాలికపై 30 మంది పైగా కామాంధులు అత్యాచారం జరిపిన వారిని తక్షణమే ఉరి తీయాలి. ఒక వైపు భేటీ బచావో, బేటి పడావో అనే పథకాలు పెడుతూ నిత్యం దేశంలో జరుగుతున్న అత్యాచారాలు, మానభంగాలు రోజు రోజుకు జరగడం విచారకరం.వెంటనే అత్యాచారం గురైన నిరుపేద బాలికపై అత్యాచారానికి పాల్పడ్డ మానవ మృగాలను, కామందులను ప్రభుత్వం తగిన గుణపాఠం చెప్పి ఉరితీయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.ఇలాంటి సంఘటనలు జరగకుండా పాలకవర్గాలు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అత్యాచారానికి గురైన ఆ బాలికకు వారి కుటుంబాన్ని తక్షణమే ఆదుకొని న్యాయం చేకూర్చాలని గిరిజన సామాజిక చైతన్య వేదిక డిమాండ్ చేస్తున్నది, సామాజిక విప్లవ ఉద్యమాభివందనాలతో గుగు లోతు కిషన్ నాయక్ గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు.

# పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలి,






**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 9, 2026:**

భూభారతిలో వచ్చిన దరఖాస్తులు పెండింగ్ లేకుండా నిబంధనల ప్రకారం పరిశీలించి త్వరగా పరిష్కరించాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని కోటపల్లి, భీమారం మండలాలలో విస్తృతంగా పర్యటించి రెవెన్యూ శాఖకు సంబంధించిన పలు కార్యక్రమాలను సమీక్షించారు కోటపల్లి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సూపరింటెండెంట్--బి తో కలిసి సందర్శించి సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, భూ భారతి కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) మ్యాపింగ్ పురోగతి, ఇతర రెవెన్యూ సంబంధిత అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, మాట్లాడుతూ ప్రజల నుంచి అందిన దరఖాస్తులను ఎటువంటి జాప్యం లేకుండా నిర్ణీత గడువులో పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న ప్రతి దరఖాస్తుపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు.

## చెన్నూర్

చెన్నూర్ మండల కేంద్రంలో నిర్వహించిన సమగ్ర భూ సర్వే అవగాహన సదస్సుకు హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర భూ సర్వే కార్యక్రమం ద్వారా భూ రికార్డుల ప్రామాణికత పెంపొందడంతో పాటు భూ వివాదాల పరిష్కారానికి, రైతుల భూ హక్కుల పరిరక్షణకు ఎంతో దోహదపడుతుందని తెలిపారు. భూ సర్వే నిర్వహణలో గ్రామస్తులు అధికారులకు పూర్తి సహకారం అందించాలని, సంబంధిత భూ పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. భూ సర్వేపై ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత రెవెన్యూ అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలిపారు.

## భీమారం

భీమారం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సూపరింటెండెంట్--బి తో కలిసి సందర్శించి సాదాబైనామా దరఖాస్తులు, భూ భారతి పెండింగ్ దరఖాస్తులు, ఎస్ఐఆర్ మ్యాపింగ్ పురోగతి, ఇతర రెవెన్యూ వ్యవహారాలపై సమీక్ష నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న ప్రతి దరఖాస్తును త్వరితగతిన పరిష్కరించడంతో పాటు ప్రజలకు పారదర్శకంగా, సమయపాలనతో సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ హెల్ప్‌డెస్క్‌ను తహసీల్దార్‌తో కలిసి పరిశీలించి ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న ఎన్యూమరేషన్ ఫారమ్‌ల డిజిటలైజేషన్ పనుల పురోగతిని సమీక్షించారు. బూత్ స్థాయి అధికారులు ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేసి నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తు, ప్రతి ఫారమ్‌ను క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఈ పర్యటనలో ఆయా మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు, బూత్ స్థాయి అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి పట్టణంలోని టి.జి.ఎస్.డబ్ల్యూ.ఆర్.ఎస్./జే.సి. బాలికల గురుకుల విద్యాలయాన్ని మండల వైద్యాధికారి డా. ఎల్లాల అంజిత్ రెడ్డి మరియు ఎంపీడీవో మహేందర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.

**కోరుట్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ మెట్ పల్లి జూలై 9**



సందర్భంగా విద్యార్థినులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, వంటగది పరిశుభ్రత, తాగునీటి సౌకర్యాలు, హాస్టల్ పరిసరాల పారిశుద్ధ్యం, సిబ్బంది విధుల నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థినులకు పరిశుభ్రమైన, పోషకాహారం అందించడంతో పాటు హాస్టల్ పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు.

అదేవిధంగా విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆహార పదార్థాల నాణ్యతలో ఎలాంటి రాజీ పడకుండా ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలను పాటించాలని, సిబ్బంది తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని ఆదేశించారు.

ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా విద్యార్థినులకు మెరుగైన వసతులు, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని వారు సూచించారు.

# ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ వేగవంతం చేయాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 9, 2026: మంచిర్యాల**



జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ప్రజలకు అందించిన ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ వేగవంతం చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరాం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో ఈ నెల 24వ తేదీ వరకు చేపట్టనున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో రాజకీయ పార్టీలు భాగస్వాములు కావాలని, బూత్ స్థాయి అధికారులు ఓటర్లకు అందించిన ఎన్యుమరేషన్ ఫారాల సేకరణలో అధికారులకు సహకరించాలని తెలిపారు. ఓటరు ఎన్యువరేషన్ ఫారం నింపడంలో రాజకీయ పార్టీలచే నియమించబడిన బూత్ స్థాయి ఏజెంట్లు సహకరించాలని, నింపిన ఫారాలను సేకరించడంలో బూత్ స్థాయి అధికారులతో కలిసి పని చేయాలని తెలిపారు. నింపిన ఫారాలలోని వివరాలను బూత్ స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు బి.ఎల్.ఓ. యాప్ లో నమోదు చేస్తారని తెలిపారు. అర్హత గల ఓటర్లు స్వయంగా ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా బూత్ స్థాయి ఏజెంట్లు సహకరించాలని, తమ బూత్ స్థాయి ఏజెంట్లు ఈ కార్యక్రమంలో పాల్గొనేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కరెంటు సమస్య పరిష్కరించిన మాయపూర్ సర్పంచ్ బ్యాగరీ జీవన్

**జన సముద్రం ప్రతినిధి జడల గంగాధర్ నందిపేట్ 9**



మాయాపూర్ గ్రామంలో కరెంటు సమస్య ఉంది కావున మన నందిపేట్ ఏఈ సార్ గారికి మన గ్రామ సర్పంచ్ జీవన్ గారు విన్నవించడం జరిగింది ఏ ఈ సార్ గారు స్పందించి రెండు 15ఎజ ట్రాన్స్ఫారం లు 2 వెంటనే మన ఊరు తెప్పించడం జరిగింది. ఈరోజు మా గ్రామంలో ట్రాన్స్ఫారంలు బిగించడం జరిగింది ఈ కార్యక్రమం పర్యవేక్షణలో సర్పంచ్ జీవన్ గారు ఉపసర్పంచ్ విష్ణు వర్ధన్ గారు వార్డు సభ్యులు గంగాధర్ గారు మల్లేష్ గారు లైన్మెన్ జీవన్ గారు మరియు గ్రామ ప్రజలు సర్పంచ్ జీవన్ గారు అడిగిన వెంటనే మన ఊరికి స్పందించి ఏఈ సార్ గారు సమస్య తీర్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు

# గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు

- భద్రాచలం నియోజకవర్గ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు దిశానిర్దేశం
- మహబూబాబాద్ ఎంపీ.పోరిక బలరాం నాయక్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 9**

**మహబూబాబాద్ ఎంపీ**





గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కట్టుబడి పనిచేసినప్పుడే మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సిద్ధిస్తుందని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ పేర్కొన్నారు.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం.. భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని గౌరవ సర్పంచ్‌లకు మరియు పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన "గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక" (జీపీడీపీ ) ప్రాంతీయ శిక్షణా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, ప్రతి గ్రామం తన సొంత వనరులను, అవసరాలను గుర్తించి శాస్త్రీయ పద్ధతిలో అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సూచించారు.

**ముఖ్యాంశాలు...**

నిధుల సద్వినియోగం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాలకు కేటాయించే నిధులను ఎలాంటి దుర్వినియోగం కాకుండా, అత్యంత ప్రాధాన్యత కలిగిన పనులకు మాత్రమే ఖర్చు చేయాలని ఎంపీ కోరారు.
సర్పంచ్‌ల పాత్ర కీలకం: గ్రామాల రూపురేఖలు మార్చడంలో కొత్తగా ఎన్నికైన మరియు సీనియర్ సర్పంచ్‌ల పాత్ర ఎంతో కీలకమని, స్థానిక సమస్యల పరిష్కారానికి వారు నిరంతరం అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు.
సమన్వయంతో పని చేయాలి: పంచాయతీ కార్యదర్శులు కేవలం ప్రభుత్వ నిబంధనలకే పరిమితం కాకుండా, సర్పంచ్‌లతో కలిసి గ్రామ సభలను విజయవంతం చేయాలని, ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు.
ప్రాధాన్యత రంగాలు: ప్రతి పంచాయతీలో తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, అంతర్గత రహదారులు మరియు హరితహారం వంటి పనులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని శిక్షణలో అధికారులకు దిశానిర్దేశం చేశారు.
ఈ శిక్షణా కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులు, జిల్లా పంచాయతీ అధికారులు (డీపీ ఓ ),ఇంచార్జ్ అధికారులు, పెద్ద సంఖ్యలో సర్పంచ్‌లు, మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సి.ఎం.ఆర్. నిర్దేశిత లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలి,

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 9, 2026: మంచిర్యాల**



జిల్లాలో సామర్థ్యానికి అనుగుణంగా రైస్ మిల్లులకు కేటాయించిన సి.ఎం.ఆర్. లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి పౌరసరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని సామర్థ్యానికి అనుగుణంగా రైస్ మిల్లులకు కేటాయించి సి.ఎం.ఆర్. లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందని, రైస్ మిల్లర్లు లక్ష్య సాధన దిశగా అధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. రైస్ మిల్లర్లు చేయవలసిన చెల్లింపులను త్వరగా పూర్తి చేయాలని, డీలర్లకు కేటాయించిన ప్రకారంగా ధాన్యం తరలింపు వేగవంతం చేయాలని తెలిపారు. డిఫాల్టర్లు త్వరగా బకాయిలు 70 శాతం వరకు చెల్లించాలని, ఆగస్టు 31వ తేదీ లోగా సి ఎం ఆర్ డెలివరీ పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డీ వ్యాపారి గ్రంధి బాబి ద్వారా నష్టపోయిన బాధితులకు న్యాయం చేస్తాం

- నరసాపురం రూరల్ సి.ఐ. కే నాగరాజు

**మొగల్తూరు జూలై 9 జనసముద్రం**



మొగల్తూరులో వడ్డీ వ్యాపారి గ్రంధి బాబి ద్వారా నష్టపోయిన బాధితులు అందరికీ న్యాయం చేసేందుకు కృషి చేస్తున్నట్లు నరసాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ కే నాగరాజు అన్నారు. గురువారం ఆయన మొగల్తూరు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మొగల్తూరు గ్రామంలో బంగారం, వెండి తాకట్టు వ్యాపారి గ్రంధి బాబి కుమారుడు బాధితులకు న్యాయం చేసేందుకు పూర్తిగా సహకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. త్వరలో తాకట్టు వ్యాపారి గ్రంధి బాబి ద్వారా నష్టపోయిన బాధితులలో న్యాయపరంగా నిజమైన బాధితులను గుర్తించి వారికి తగిన విధంగా న్యాయం చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మొగల్తూరు మండలం కేపీ పాలెం పేరుపాలెం బీచ్ లో మృతు సంఘటనలు జరగకుండా ఉండేందుకు తగిన విధముగా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. బీచ్ ప్రాంతంలో మద్యపానం లభించకుండా కఠిన చర్యలు శాఖాపరంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మైరెన్ పోలీసులు మరియు మొగల్తూరు పోలీసులు సంయుక్త సహకారంతో ప్రత్యేక చర్యలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. 216 జాతీయ రహదారిపై తరచూ జరుగుతున్న ప్రమాదకర సంఘటనలపై ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి పర్యవేక్షించే అధికారులకు ప్రత్యేక సూచనలు తెలియజేస్తామని తెలిపారు. సీతారాంపురం స్వర్ణాంధ్ర కళాశాల ప్రాంతం నుండి దారితిప్ప 216 జాతీయ రహదారి వరకు గల మార్గంలో సెంట్రింగ్ లైట్లు వెలగక వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని అటువంటి సమస్యలపై వెంటనే సెంట్రింగ్ లైట్లు సక్రమంగా వెలిగేలా చూడాలని ఆయా శాఖ అధికారులకు తెలియజేస్తామని తెలిపారు. 216 జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణ కొరకు మరియు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఉండేందుకు పెట్రోలింగ్ తరచూ నిర్వహించేలా తగిన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మొగల్తూరు ఎస్సై జి వాసు మరియు పోలీస్ సిబ్బంది స్టేషన్ పరిధిలో ప్రజలకు చేపడుతున్న రక్షణ చర్యలపై ఆయన కొనియాడారు. స్టేషన్లో నమోదైన వివిధ కేసులలో సాధిస్తున్న పురోగతిపై ఆయన ఆయన ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈయన వెంట మొగల్తూరు సబ్ ఇన్స్పెక్టర్ జి వాసు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# మహబూబాబాద్ పట్టణంలో ముగ్గురు యువకుల అరెస్ట్-గంజాయి స్వాధీనం:

- మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ రఘుపతి రెడ్డి.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జూలై 9**




మహబూబాబాద్ పట్టణ పరిధి గాయత్రి గుట్ట ప్రాంతంలో పోలీసులు నిర్వహించిన తనిఖీలలో గంజాయి తాగుతున్న ఏ 1) హలవత్ నిశాంత్, తండ్రి పేరు వీరన్న, 26 సం, వృత్తి: ప్రైవేట్ జాబ్, గ్రామం లక్ష్మీపురం, ఏ 2) వాంకుడోత్ ప్రవీణ్ కుమార్, తండ్రి పేరు శంకర్, 25 సం, వృత్తి: ఆటో డ్రైవర్, గ్రామం ముత్యాలమ్మ తండ, మరియు ఏ 3) బోట్ల సాయి చరణ్, తండ్రి పేరు రామ్మూర్తి, 25 సం, వృత్తి: ప్రైవేట్ జాబ్, టౌన్ గోగులమల్లయ్య బజార్, మహబూబాబాద్ అనే ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నట్లు టౌన్ ఇన్స్పెక్టర్ రఘుపతి రెడ్డి తెలిపారు. నిందితుల వద్ద నుండి సుమారు రూ.64,000/- విలువచేసే మొత్తం 1కేజీ ఎండు గంజాయిని మరియు ఒక బజాజ్ మోటార్ సైకిల్ తో పాటు మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మరియు తప్పించుకున్న ఏ 4) బోడ వినోద్, ఏ 5) భూక్యా వీర, ఏ 6) జి . ప్రశాంత్ అనే నిందితుల కొరకు ప్రత్యేక టీం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం మరియు రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని, యువత మత్తుకు బానిసై జీవితాలు పాడు చేసుకోవద్దని, ప్రజలు ఇలాంటి కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు తెలియజేయాలని సూచించారు.

# రైతులకు పట్టా పాసు పుస్తకాల

- భూ హక్కుల భద్రతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది: ఎమ్మెల్యే మద్దిపాటి.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 9 ద్వారకా తిరుమల ప్రతినిధి.**






గోపాలపురం నియోజకవర్గం, ద్వారకాతిరుమల మండలం, కొమ్మర గ్రామంలో గురువారం నాడు అర్హులైన రైతులకు పట్టా పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు రైతులకు పట్టా పాసు పుస్తకాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... రైతుల శ్రేయస్సు కోసం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని స్పష్టం చేశారు. రైతులకు తమ భూములపై పూర్తిస్థాయి హక్కులను కల్పిస్తూ, భూ రికార్డుల భద్రతకు పెద్దపీట వేస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాలు, సేవలు ఏ చిన్నపాటి ఆటంకం లేకుండా నేరుగా అర్హులైన రైతులకు చేరేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన ఉద్ఘాటించారు. నియోజకవర్గంలోని ప్రతి రైతు సంక్షేమమే లక్ష్యంగా తమ నిరంతర కృషి కొనసాగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు లంక సత్యనారాయణ, మాజీ ఎంపీపీ మరియు రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి ఏపూరి దాలయ్య, మాజీ జెడ్పిటిసి దేవరపల్లి వీరస్వామి చౌదరి, సీనియర్ నాయకులు మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, ఉపాధ్యక్షులు గురజాల చంద్రరావు, వాణిజ్య విభాగం అధ్యక్షుడు ఇమ్మడి రత్నాజీ, రామన్నగూడెం సొసైటీ చైర్మన్ బొబ్బ రాము, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు పాతూరు సహృదయ, తహసిల్దార్ సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు సురేష్, ఇతర కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు అధికారులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా పనిచేయాలి





- GPDP శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు డా. తెల్లం వెంకట్రావు, పాయంవెంకటేశ్వర్లు

**జనసముద్రం న్యూస్ జూలై 9 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా**

భద్రాచలం, వీరభద్ర ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీల సమగ్ర అభివృద్ధి కోసం గ్రామ స్థాయి అవసరాలను గుర్తించి, ప్రజల భాగస్వామ్యంతో సమర్థవంతమైన ప్రణాళికలను రూపొందించాలని భద్రాచలం ఎమ్మెల్యే డా,తెల్లం వెంకట్రావు, పినపాక ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక (ఙ్ణా) రూపకల్పనపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు, త్రాగునీరు పారిశుద్ధ్యం, విద్య, వైద్యం, రహదారులు, ఉపాధి కల్పన వంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకుని ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా రూపొందించే అభివృద్ధి ప్రణాళికల ద్వారా గ్రామాల సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని, అధికారులు మరియు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ పర్ఫామెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ లో మంచిర్యాల జిల్లాకు 2వ స్థానం,

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 9, 2026:**




కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ 2025 - 26 విద్యా సంవత్సరానికి సంబంధించి విడుదల చేసిన పర్ఫామెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ ర్యాంకులో మంచిర్యాల జిల్లా 360 స్కోర్ తో రాష్ట్రంలో 2వ స్థానంలో నిలిచిందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాశాఖ అధికారి పి.చంద్రయ్య, అధికారులతో కలిసి పర్ఫామెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ 2025-26 నివేదికను విడుదల విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరంలో 324 స్కోర్ తో జిల్లా 3వ స్థానంలో నిలువగా అన్ని విభాగాలలో ప్రతిభను మెరుగుపరచుకొని ఈ సంవత్సరం 360 స్కోర్ తో 2వ స్థానంలో నిలిచిందని, తెలంగాణ రాష్ట్రం తన స్థానాన్ని మెరుగుపరచుకొని జాతీయస్థాయిలో 18 వ స్థానంలో నిలవడం అభినందనీయమని తెలిపారు. ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలలో మూత్రశాలలు లేని పాఠశాలలను గుర్తించి మౌలిక వసతులను కల్పించడంతో పాటు అమ్మ ఆదర్శ పాఠశాల పనుల ద్వారా పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, తరగతి గదులకు అవసరమైన మరమ్మత్తులు చేపట్టడం, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు, ఆదర్శ పాఠశాల లకు అనుబంధంగా ఉన్న బాలికల వసతి గృహాలలో విద్యార్థులకు అదనంగా వసతి గదులు, భోజనశాల, వంటశాల, మూత్రశాలలు, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్ లు నిర్మించడము, ఆర్ఓ వాటర్ ప్లాంట్లను ఏర్పరచడం, ఇంటర్మీడియట్ బ్లాక్ లను నిర్మించడం వంటి చర్యలతో పాఠశాలలో మౌలిక వసతులు బలోపేతమై ఎక్కువ స్కోరు సాధించడం జరిగినదని తెలిపారు. పాఠశాలలలో పర్యవేక్షణ మెరుగుపరిచేందుకు దాదాపు 50 మంది సభ్యులతో 8 తనిఖీ బృందాలను ఏర్పాటు చేసి 485 పాఠశాలలను పూర్తి స్థాయిలో సమగ్రంగా తనిఖీ చేయడం జరిగిందని, డిజిటల్ విద్యను బలోపేతం చేయడం ద్వారా డిజిటల్ విద్యా విభాగంలో స్కోరు మెరుగైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారులు ఎం.భరత్ కుమార్, జంబోజు సత్తయ్య, కృష్ణమూర్తి, రాజ్ కుమార్ పాల్గొన్నారు

# కెసిఆర్ పాలన లో తెలంగాణ సుభిక్షంగా ఉంది ...

- ప్రజా సమస్యలు గాలికి వదిలి పాలన చేస్తున్న కాంగ్రెస్ సర్కార్
- రాబోయే కాలం లో రాష్టంలో ఎగిరేది గులాబీ జెండా నే
- టీఆర్ఎస్.నియోజక నేతమానే రామకృష్ణ

**జన సముద్రం న్యూస్ జూలై 9 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా**




భద్రాచలం పట్టణం లో 16 వార్డుదీ=ా పార్టీ సమావేశం కాపుల నవీన్ అధ్యక్షత న జరిగింది...ఈ సమావేశం లో ముఖ్య అతిధి గా పాల్గొన్న మానే రామకృష్ణ మాట్లాడుతూ...తెలంగాణ రాష్టం కెసిఆర్ పాలన లో సుభిక్షం గా ఉంది అని అన్నారు.. రాష్టంలో 10 ఏండ్ల పాలనలో స్వర్ణ యుగం గా ఉందని, ప్రస్తుతప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయలేక చేతులెత్తేసి పాలన చేస్తున్నది అని అన్నారు....ప్రజా సమస్యలపై గులాబీ జెండా ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటుంది అని అన్నారు....ఈ సమావేశంలో మండల పార్టీ నాయకులు ఆకోజు సునీల్ కుమార్,కాపుల సూరిబాబు, పసుపులేటి రమేష్, దానియేలు ప్రదీప్, కొల్లి పాక శివ, రావూరి రవికిరణ్, మహిళా నాయకులు కావూరి సీతమహాలక్షి, ఎండీ ముంతాజ్. నర్సమ్మ, కాపుల సుకన్య తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా చిట్టిమల్ల ప్రసాద్.

**జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జూలై 9.**



పినపాక మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా చిట్టి మల్ల ప్రసాద్ ను రాష్ట్ర చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గద్దల రమేష్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పినపాక మండలంలో చురుకుగా పనిచేస్తున్నందుకు నియమించినట్లు తెలిపారు. పినపాక మండలంలోని పలువురు నాయకులు చిట్టిమల్ల ప్రసాద్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రసాద్ మాట్లాడుతూ మండలంలోని ఎస్సీ వర్గాల సంక్షేమం, వారి సమస్యలను పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్తతో సమన్వయంగా పనిచేస్తూ, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ విజయానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు, రాష్ట్ర, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. శక్తివంచన లేకుండా పని చేస్తానని ప్రసాద్ తెలిపారు.

# పురందరేశ్వరిని కలిసిన సీఎల్ వెంకట్రావు...

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం.జులై.09.**



రాష్ట్ర భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకురాలు దగ్గుపాటి పురందరేశ్వరిని ఆ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ సీఎల్ వెంకట్రావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెతో పార్టీ అభివద్ధి అంశాలపై ఆయన మాట్లాడారు. డాక్టర్ సీఎల్‌తో పాటు పాపయ్య ఉన్నారు.

# 15 ఏళ్ల నిరీక్షణకు తెరదించిన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 9 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారకా తిరుమల మండలం, తిరుమలపాలెం గ్రామ ప్రజలు దశాబ్ద కాలంగా ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్యకు గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు శాశ్వత పరిష్కారం చూపారు. గ్రామ ప్రజలు తమ ఇంటి రుణాలు, భూమి రిజిస్ట్రేషన్ల కోసం ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించి, వారిలో నూతనోత్సాహాన్ని నింపారు.గ్రామంలోని సర్వే నెంబర్ 322/3లో గల 32 ఎకరాల గ్రామ కంఠం భూమి గత 15 సంవత్సరాలుగా 'హోల్డ్'లో ఉండటంతో, గ్రామస్తులు తమ ఇళ్లకు సంబంధించి ఎటువంటి రిజిస్ట్రేషన్లు చేసుకోలేక, బ్యాంక్



రుణాల కోసం తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ సమస్యను గ్రామ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే స్పందించి, కలెక్టర్, జాయింట్ కలెక్టర్ మరియు సంబంధిత కమిషనర్లతో స్వయంగా మాట్లాడారు. ఈ సమస్యను అత్యవసరంగా పరిగణనలోకి తీసుకుని, అడ్డంకులను తొలగించాలని ఆదేశించడంతో, అధికారులు ప్రక్రియను వేగవంతం చేశారు. ఫలితంగా, ప్రస్తుతం ఆ భూమికి సంబంధించిన రిజిస్ట్రేషన్ల అడ్డంకులు పూర్తిగా తొలగిపోయాయి. గత ప్రభుత్వాలు, గత నాయకులు చేయలేకపోయిన ఈ కీలక పనిని, ఎమ్మెల్యే తక్కువ కాలంలోనే పరిష్కరించడం పట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకున్న గ్రామ ప్రజలు, ఎమ్మెల్యే కి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. "ఇలాంటి ప్రజా సేవకుడు మన నియోజకవర్గంలో ఉండటం మన అదృష్టం" అని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మాసిరెడ్డి హరిబాబు, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి గుంపుల లక్ష్మణ రావు, మరియు మాసిరెడ్డి గాంధీ, షేక్ మీరా, సుబ్బారావు, వడ్లమూడి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా దంపతులు

**హనుమకొండ జూలై 9(జనసముద్రం)**

వరంగల్ మహానగరంలోని చారిత్రక ప్రసిద్ధి చెందిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ శివప్రతాప్ శుక్లా దంపతులు గురువారం సాయంత్రం సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన గవర్నర్ దంపతులకు దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఎం. హనుమంతరావు, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్యశారదా దేవి, వరంగల్ జోన్ డిప్యూటీ కమిషనర్ కృష్ణప్రసాద్, ఆలయ ఈవో రామల సునీత, ప్రధానార్చకులు భద్రకాళి శేషు, వేదపండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.గవర్నర్ దంపతులు ముందుగా ఆలయ గోశాలలో గోవులకు గోగ్రాసం అందించి, అనంతరం శంకరాచార్యులు, వల్లభ గణపతిని దర్శించుకుని ధ్వజస్తంభం వద్ద నుంచి



ఆలయంలోకి ప్రవేశించారు. అమ్మవారికి దీపారాధన నిర్వహించి, ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు.అనంతరం శివాలయంలో భద్రేశ్వర స్వామికి అభిషేకం నిర్వహించిన గవర్నర్ దంపతులకు ఆలయ మహామండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించారు.ఆలయ అధికారులు అమ్మవారి శేషవస్త్రాలు, ప్రసాదాలను గవర్నర్ దంపతులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎండోమెంట్స్ కమిషనర్ ఎం. హనుమంతరావు,



హనుమకొండ మరియు వరంగల్ జిల్లాల కలెక్టర్లు, ఆలయ ఈవో రామల సునీత కలిసి భద్రకాళి అమ్మవారి తైలవర్ణ చిత్రపటాన్ని గవర్నర్‌కు బహూకరించారు.దీనిపై గవర్నర్ శివప్రతాప్ శుక్లా సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గవర్నర్ ప్రధాన కార్యదర్శి దానకిషోర్, జిల్లా పోలీసు శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, దేవాదాయ శాఖ అధికారులు, వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.

# డోకిపర్రు శ్రీ వేంకటేశ్వరుని సన్నిధికి...

**●ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం...**

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం.జులై.09.**

మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ఆలయ నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతుల చేతుల మీదుగా గురువారం నుంచి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్నట్లు బాపిరెడ్డి, భాస్కరమ్మ దంపతులు తెలియజేశారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో ఇప్పటికే పదుల సంఖ్యలో మెయిల్ ద్వారా ఉచిత బస్సులను భక్తుల సౌకర్యార్థం మెయిల్ అధినేత క్రిష్ణారెడ్డి నిర్వహిస్తున్నారు. అలాగే శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ట్రస్ట్ ద్వారా భక్తుల సేవలో ఈ ఉచిత బస్సు సేవ




చేపట్టినట్లు బాపిరెడ్డి, భాస్కరమ్మ దంపతులు చెప్పారు. నిడుమోలు నుంచి డోకిపర్రు శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం, డోకిపర్రు శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం నుంచి కౌతవరం వరకు భక్తులు మరియు ప్రయాణికుల సౌకర్యార్థం ఉచిత బస్సు సేవ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ సేవను



అందరూ సద్వినియోగం చేసుకోవలసిందిగా మనవి చేశారు. 'సేవే పరమో ధర్మః -- భక్తుల సేవే శ్రీహరి సేవ'గా భావిస్తున్నామని చెప్పారు. 'భక్తి ఉన్న చోట సేవ ఉంటుంది... 'సేవ ఉన్న చోట శ్రీ వేంకటేశ్వర స్వామి వారి అనుగ్రహం ఉంటుంది' అని పేర్కొన్నారు. ఈ 'ఉచిత ప్రయాణం -- భక్తులకు ఆనందం, కలుగజేస్తుందని ఆశిస్తున్నామని చెప్పారు. శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు సదా భక్తులతో ఉండాలి' అని శ్రీ భూసమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ ట్రస్ట్ తరఫున కోరుతున్నామని నిర్వాహకులు బాపిరెడ్డి, భాస్కరమ్మ కోరారు.

# చిట్వేలి పీఎం శ్రీ జడ్‌పీ హైస్కూల్‌లో ఎన్‌సీసీ ప్రవేశ నమోదు

**●50 మంది కాండేట్లుఎంపిక -- ఎన్‌సీసీ ప్రాముఖ్యత వివరించిన లెఫ్టినెంట్ కల్నల్ లలిత్ బాబు**

**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్ జూలై 9 జనసముద్రం న్యూస్**

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని చిట్వేలు మండలంలో పీ ఎం జడ్‌పీ ఉన్నత పాఠశాల ఎన్సిసి ట్రూప్, చిట్వేలులో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఎన్‌సీసీ ప్రవేశ నమోదు కార్యక్రమం ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 30వ ఆంధ్ర బెటాలియన్ ఎన్సిసి ఏవో లెఫ్టినెంట్ కల్నల్ లలిత్ బాబు ఆధ్వర్యంలో 32 మంది జూనియర్ డివిజన్ (జెడి), 18 మంది జూనియర్ వింగ్ (జె డబ్ల్యూ) క్యాడెట్లను ఎంపిక చేయగా, అదనంగా 8 మంది రిజర్వ్ క్యాడెట్లను ఎంపిక చేశారు.

లెఫ్టినెంట్ కల్నల్ లలిత్ బాబు మాట్లాడుతూ ఎన్‌సీసీ విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, దేశభక్తి, సేవాభావం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే అత్యుత్తమ



యువజన సంస్థ అని పేర్కొన్నారు. ఎన్‌సీసీ ద్వారా విద్యార్థులకు సైనిక శిక్షణతో పాటు జాతీయ సమైక్యత, సామాజిక బాధ్యత, విపత్తుల సమయంలో సేవా దృక్పథం అలవడుతుందని వివరించారు. భవిష్యత్తులో రక్షణ దళాలు, పోలీసు శాఖ మరియు ఇతర పోటీ పరీక్షల్లో ఎన్‌సీసీ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని సూచించారు...పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు, ఎన్సిసి అధికారి పసుపుల రాజశేఖర్ విద్యార్థులను అభినందిస్తూ, పాఠశాల ఎన్‌సీసీ ట్రూప్ రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో సుబేదార్ దిలీప్ పాల్, బీహెచ్ఎం బాలకృష్ణ, హవిల్దార్ వరహాలు, స్వాతి, కిరణ్ కుమార్, చలమారెడ్డి, భాష, నాయక్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఫోటో క్యాప్షన్లు:-

ఎన్‌సీసీ ప్రవేశ కార్యక్రమంలో విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తున్న లెఫ్టినెంట్ కల్నల్ లలిత్ బాబు.

ఎంపికైన ఎన్‌సీసీ క్యాడెట్లతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎన్‌సీసీ ఆఫీసర్ పసుపుల రాజశేఖర్, సుబేదార్ దిలీప్ పాల్, బీహెచ్ఎం బాలకృష్ణ, హవిల్దార్ వరహాలు.

పీఎం శ్రీ జడ్‌పీ ఉన్నత పాఠశాల చిట్వేలులో నిర్వహించిన ఎన్‌సీసీ ప్రవేశ నమోదు కార్యక్రమం దృశ్యం.

# మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు, జైపూర్ ఎస్సై ఎల్. భూమేష్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 9:**




మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని జైపూర్ ఎస్సై ఎల్. భూమేష్ అన్నారు, గురువారం రోజున జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందారం ఎక్స్ రోడ్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు, జైపూర్ ఎస్సై ఎల్. భూమేష్, మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలని, మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకోబడతాయని, వాహనదారులు తప్పకుండా హెల్మెట్, సీట్ బెల్ట్, ఇన్సూరెన్స్, కలిగి ఉండాలని అన్నారు, ఈ కార్యక్రమంలో వారి వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు

# చిన్న వెంకన్న సేవలో ఏపీ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమిషన్ కార్యదర్శి.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 9 ద్వారకాతిరుమల ప్రతినిధి.**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమిషన్ కార్యదర్శి (ఐఏఎస్) సుబ్బా చిన్న రాముడు కుటుంబ సమేతంగా గురువారం ఆలయానికి విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు, పండితులు తూర్పు వైపు గాలిగోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు .స్వామివారి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు, స్వామివారి ప్రసాదాలను ,శేష వస్త్రాన్ని సమర్పించారు. ఈవో వి. త్రినాథరావు స్వామివారి జ్ఞాపికను అందించారు. వీరితోపాటు ఆలయ అధికారులు, ఏఈఓ మెట్టపల్లి దుర్గారావు, సూపర్నెంట్ ఐవి. రామారావు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన మందిరం శంకుస్థాపనలో పాల్గొన్న పోతుర్రి రామరాజు





**మొగల్తూరు జులై 09 జనసముద్రం**

మొగల్తూరు మండలం కేపీ పాలెం నార్త్ తంగెళ్లగూడెం గ్రామంలో నూతన శ్రీరామాలయ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి పొత్తూరి రామరాజు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగామాట్లాడుతూ, ఆలయాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందించడంలో దేవాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. నూతన శ్రీరామాలయ నిర్మాణం విజయవంతంగా పూర్తై, భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలవాలని ఆకాంక్షించారు.

జక్కం శ్రీమన్నారాయణ ఏఎంసీ చైర్మన్,
నాగిడి రాంబాబు నరసాపురం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు,
బొక్క పెద్దిరాజు,బొక్క ఏడుకొండలు, కొప్పినేని శ్రీనివాసు. గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సర్ సర్వేలో భాగంగా పంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన నరసాపురం ఆర్డీవో దాసిరాజు

**మొగల్తూరు జూలై 9 జనసముద్రం**

మొగల్తూరు మండలంలో ఎస్ ఐ ఆర్ సర్వే పరిశీలించగా కేవలం 83% మాత్రమే పూర్తవడం పట్ల నరసాపురం ఆర్డీవో కే. దాసిరాజు మండల స్థాయి పర్యవేక్షణ అధికారులపై ధ్వజమెత్తారు. మొగల్తూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎస్ ఐ ఆర్ సర్వే పరిశీలనపై మండల స్థాయి పర్యవేక్షణ అధికారులు మండల తహసిల్దార్ అహ్మద్ ఫరూక్, మొగల్తూరు ఎంపీడీవో సిహెచ్ త్రిశూలపాణి లతో చర్చించారు. మండలంలో మిగిలిన 17% సర్వే పనులు జూన్ 14 వ తేదీ లోపు పూర్తి చేసేలా కృషి చేయాలని ఆయన కోరారు. మొగల్తూరు గ్రామపంచాయతీ పరిధిలో 104 పోలింగ్ బూత్ లో కేవలం ఈరోజు నాటికి 74 శాతం మాత్రమే పూర్తి చేసి సర్వే బాగా వెనకబడి ఉన్నట్లుగా



ఆయన గుర్తించారు. త్వరగా వేగంగా ఎస్.ఐ.ఆర్. సర్వే 104 పోలింగ్ బూత్ లో బిఎల్ఓ లకు తగిన ఆదేశాలు యుద్ధ ప్రాతిపదికన జారీ చేసి నూరు శాతం పూర్తయ్యేలా తగిన ఆదేశాలు ఆయన జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మొగల్తూరు గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారి బొండాడ పరమానందరావు, కూటమి నాయకులు మామిడిశెట్టి సత్యనారాయణ, పాల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# 78వ జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు

**●అఖిల భారతీయ విద్యార్థి సంఘాల కన్వీనర్ నాగిరెడ్డి**

**రాయచోటి జనసముద్రం న్యూస్ జలై 9**

స్వామి వివేకానంద యువతకు ఆదర్శం

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 78వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రాయచోటి పట్టణంలోని సందీప్ జూనియర్ కళాశాలలో వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విభాగ కన్వీనర్ నాగిరెడ్డి మాట్లాడుతూ, 1949 జూలై 9వ తేదీన ఢిల్లీ యూనివర్సిటీలో కేవలం నలుగురితో ప్రారంభం అయినది. ప్రస్తుతం ప్రపంచంలోనే అతి పెద్ద విద్యార్థి సంస్థగా ఎదిగింది. వరకు ఎటువంటి సమస్యల్లో ముందుండి పోరాడుతుందని అన్నారు. సందీప్ కళాశాల యాజమాన్యం వెంకటరామి రెడ్డి మాట్లాడుతూ కేవలం విద్యార్థుల కోసమే కాక పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు అన్నారు. మరియు ప్రిన్సిపాల్ జగన్ మాట్లాడుతూ స్వామి వివేకానంద వంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని సమాజంలో వెలుతుందని అలాగే "వివేకానంద మాట బాట" అనే గొప్ప నినాదంతో యువతను చైతన్యవంతం చేయడంలో చాలా గొప్ప




స్థానాన్ని పొందిదని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థి నాయకులు విజయ్ మహరాజ్ విజయ్ పెసల, రామ్ ప్రసాద్, కిషోర్, జయప్రకాశ్ మొదలైన విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# చిన్న వెంకన్న హుండీ లెక్కింపు.

**ఆదాయం రూ. 1.98 కోట్లు.**

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 9 ద్వారకాతిరుమల ప్రతినిధి.**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి హుండీ ఆదాయం అధిక మొత్తంలో లభించింది.హుండీల ఆదాయాన్ని ఆలయ అధికారులు ప్రమోద కళ్యాణ మండపంలో అత్యంత భారీ భద్రత ఏర్పాట్లు నడుమ ఆలయ అధికారులు హుండీలను గురువారం తెరిచి లెక్కించారు. గడిచిన 17 రోజులకు రూ.1,98,46,114/- బంగారం 0.219 గ్రాములు, వెండి 2.070 కేజీలు శ్రీవారి కానుకలుగా వచ్చాయన్నారు. చెల్లని పాత రూ. 1,000(5 నోట్లు)పాత రూ.500 (10నోట్లు) చెల్లని రూ. 10,000/- నోట్లతో పాటు 15 పలు విదేశీ కరెన్సీలు వచ్చాయని ఈవో వెంద్ర త్రినాథరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ ఎండోమెంట్ ఆఫీసర్ కే శ్రీనివాస్ , ట్రస్ట్ బోర్డ్ సభ్యులు ,ఏఈవోలు, సూపరింటెండెంట్లు, ఆలయ సిబ్బంది , ద్వారకాతిరుమల ఎస్సై టి.సుధీర్, పోలీస్ సిబ్బంది,సేవాదళం తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ కమిషనర్.. విజయ ప్రతాపరెడ్డి సుడిగాలి పర్యటన..!!

**నీతికి.. నిజాయితకు.. మాట తప్పని, మడమతిప్పని.. ఏకైక ఆఫీసర్ ఈ ఫుడ్ కమిషనర్..!!**
**గవర్నమెంట్ స్కూల్స్ మరియు హాస్టల్స్ లో ఉన్న విద్యార్థిని..!! విద్యార్థులు..!! కడుపు నిండుగా ఆహారం తింటున్నారంటే ఇటువంటి నిజాయితీగల ఆఫీసర్ల ప్రతిఫలమే..!!**
**రాజకీయ నాయకులకు గానీ, బంధుత్వానికి గాని, లొంగని నిజాయితీగా పనిచేస్తున్న వ్యక్తి.. "ఈ డేర్ అండ్ డైనమిక్ డాషింగ్ హీరో ".. అను పిలవబడుతున్న మన... "ఫుడ్ కమిషనర్ విజయ్ ప్రతాప్ రెడ్డి"..!!**

**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్ జూలై 9**





**జనసముద్రం న్యూస్**

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో, రైల్వే కోడూర్ మండలం నందు అనేక గవర్నమెంట్ స్కూల్స్ ని, హాస్టల్ ని మరియు రేషన్ స్టోర్స్ ని ఏకకాలంలో తనిఖీ చేసి రేషన్ షాప్ డీలర్లకి మరియు స్కూల్స్ లో ఫుడ్ కాంట్రాక్టర్లు కి , హాస్టల్ వార్డెన్లకి వాటికి సంబంధించిన ఆఫీసర్లకి తగు సూచనలు ఇవ్వడం జరిగినది.. అంతేకాక రేషన్ షాపుల్లో కొలతలు మరియు మిగిలిన స్టాకు రేషన్ కార్డులు ఉన్న కొంతమంది వ్యక్తుల్ని పలకరించి మీకు గవర్నమెంట్ నుంచి వస్తున్న రేషన్ బియ్యం గాని, చక్కెర గాని అందుతున్నాయా లేదా అంటూ విచారించి తెలుసుకోవడం జరిగినది.. అంతేకాక గురుకుల పాఠశాలలో మరియు గవర్నమెంట్ స్కూల్ వద్దకు వెళ్లి మెను ప్రకారం మీకు ఫుడ్ అందుతుందా లేదా అంటూ విద్యార్థులతో ముఖాముఖి తెలుసుకోవడం జరిగినది.. రైల్వేకోడూరు పట్టణమునందు స్టోర్స్ గానీ స్కూళ్లలో ఫుడ్డు పెట్టడం విషయంలో గానీ హాస్టల్స్ లో గాని అన్ని విధాలా మెనూ ప్రకారమే సవ్యంగా జరుగుతుందంటూ విలేకరుల సమావేశంలో ఫుడ్ కమిషనర్ విజయ ప్రతాపరెడ్డి వివరించడం జరిగినది.. చిన్నచిన్న లోపాలని సరిదిద్దుకోవాలి.. మరో మారు ఏ చిన్న విషయం కూడా నాకు కంప్లైంట్ రూపంలో వస్తే కఠిన చర్యలు తీసుకోబడతాయి అంటూ ఎంఈఓ కు మరియు హాస్టల్ వార్డెన్స్ కి ఫుడ్ కాంట్రాక్టర్స్ కి హెచ్చరికలు జారీ చేయడం జరిగినది అంటూ తెలియపరిచారు.. ఎట్టికేలకు రైల్వే కోడూరు మండలంలో ఉండే గవర్నమెంట్ స్కూల్స్ లోని ఫుడ్ ని ఎస్టిగురుకుల పాఠశాలహాస్టల్ లో ఉండే ఫుడ్ ని తనిఖీ చేసి వారికి సూచనలు ఇవ్వడం జరిగినది.. మెనూలో ఉన్న విధంగానే మీరు మెయింటినెన్స్ చెయ్యాలి లేని ఎడల కఠిన చర్యలు తప్పవని వాళ్ళకి చెప్పడం జరిగినది..

# ఘనంగా ముగిసిన క్లస్టర్--ఎ 5వ తెలంగాణ పోలీస్ గేమ్స్ & స్పోర్ట్స్ మీట్--2026

**- రాష్ట్రవ్యాప్తంగా 21 పోలీస్ యూనిట్ల నుంచి పాల్గొన్న 831 మంది పోలీస్ క్రీడాకారులు**
**- హైదరాబాద్ కమిషనరేట్‌కు ఓవరాల్ ఛాంపియన్‌షిప్**
**- ద్వితీయ స్థానం సాధించిన టీజీఎస్పీ--××, తృతీయ స్థానంలో లో నిలిచిన మల్కాజిగిరి కమిషనరేట్**

మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 5వ తెలంగాణ పోలీస్ గేమ్స్ ढ స్పోర్ట్స్ మీట్--2026 (క్లస్టర్--ఎ) రెండు రోజుల పాటు అత్యంత ఉత్సాహభరితంగా, క్రీడా స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ విజయవంతంగా ముగిసింది. జూలై 8, 9 తేదీల్లో సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఈ ప్రతిష్టాత్మక క్రీడా పోటీల్లో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ పోలీస్ యూనిట్లకు చెందిన అధికారులు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.

ఈ క్రీడలను జూలై 8న తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) సి.వి. ఆనంద్ స్పోర్ట్స్ టార్చ్‌ను అందించి ఈ పోలీసు క్రీడలను ఘనంగా ప్రారంభించారు.

ప్రారంభోత్సవ కార్యక్రమంలో మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్, పోలీస్ (పి ढ ఎల్, స్పోర్ట్స్) ఇన్‌స్పెక్టర్ జనరల్ డా. గజారావు భూపాల్, ప్రముఖ సినీ నటుడు నవీన్ పోలిశెట్టి, పలువురు ఉన్నతాధికారులు, క్రీడాకారులు, విద్యార్థులు, మీడియా ప్రతినిధులు, విశిష్ట అతిథులు పాల్గొన్నారు.

మల్కాజ్గిరి సిపి సుమతి మాట్లాడుతూ, తెలంగాణ పోలీస్ సిబ్బందిలో శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం, క్రమశిక్షణ మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ ఆధ్వర్యంలో తెలంగాణ పోలీస్ క్రీడలకు నూతన దిశను చూపే సంస్కరణలు అమలులోకి వచ్చాయన్నారు. ఈ ఏడాది తొలిసారిగా రాష్ట్ర పోలీస్ గేమ్స్‌ను ఐదు క్లస్టర్లలో నిర్వహించే విధానాన్ని ప్రవేశపెట్టడం ద్వారా సి వి ఆనంద్ పోలీస్ క్రీడల చరిత్రలో ఒక కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ విధానం వల్ల మరింత మంది అధికారులు, సిబ్బంది తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించే అవకాశం పొందుతారని, ప్రతిభావంతులను గుర్తించి అఖిల భారత పోలీస్ గేమ్స్‌తో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలకు సిద్ధం చేయడం మరింత సులభమవుతుందని పేర్కొన్నారు.







వెల్లువిరిసిన క్రీడా స్ఫూర్తి....

క్లస్టర్--ఎాలో భాగంగా మొత్తం 14 ఇండోర్ క్రీడా విభాగాల్లో పోటీలు నిర్వహించారు. వీటిలో రెజ్లింగ్, బాక్సింగ్, బాడీ బిల్డింగ్, ఆర్మ్ రెజ్లింగ్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, యోగా, జూడో, వుషు (టావోలుతో సహా), తైక్వాండో, కరాటే, పెన్చాక్ సిలాట్, ఫెన్సింగ్, జిమ్నాస్టిక్స్ విభాగాల్లో వివిధ కేటగిరీల్లో పోటీలు జరిగాయి.

ఈ పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 21 పోలీస్ యూనిట్లకు చెందిన మొత్తం 831 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వీరిలో 683 మంది పురుషులు, 148 మంది మహిళా పోలీస్ సిబ్బంది ఉన్నారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ, మల్కాజిగిరి వంటి కమిషనరేట్లు, జిల్లా పోలీస్ యూనిట్లు, తెలంగాణ స్పెషల్ పోలీస్ (టీజీఎస్పీ), ఆర్‌బీవీఆర్‌ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ, పోలీస్ ట్రైనింగ్ కాలేజీలు, గ్రేహౌండ్స్, ఆక్టోపస్, కమ్యూనికేషన్స్, పోలీస్ కంప్యూటర్ సర్వీసెస్ అండ్ స్టాండర్డ్స్ , పోలీస్ ట్రాన్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్ , ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో, తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో, సీఐడీ, రైల్వే పోలీస్ తదితర యూనిట్లు పాల్గొన్నాయి.

పోటీలు అత్యంత క్రమశిక్షణతో, ఉన్నత ప్రమాణాలతో నిర్వహించగా, క్రీడాకారులు విశేష ప్రతిభను కనబరిచారు.

ఓవరాల్ ఫలితాలు ...

హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ అత్యుత్తమ ప్రదర్శనతో మొత్తం 140 పతకాలు సాధించి ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచింది. ఇందులో 64 స్వర్ణ, 44 రజత, 32 కాంస్య పతకాలు ఉన్నాయి.

తెలంగాణ స్పెషల్ పోలీస్--×× (ం+బూ-××) 58 పతకాలతో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఇందులో 19 స్వర్ణ, 16 రజత, 23 కాంస్య పతకాలు ఉన్నాయి.

మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ కూడా 58 పతకాలు సాధించి తృతీయ స్థానంలో నిలిచింది. ఇందులో 12 స్వర్ణ, 20 రజత, 26 కాంస్య పతకాలు ఉన్నాయి. క్లస్టర్ విధానంలో తొలిసారిగా క్రీడల నిర్వహణ ఈ ఏడాది నుంచి తెలంగాణ పోలీస్ గేమ్స్‌ను ఆల్ ఇండియా పోలీస్ గేమ్స్ క్యాలెండర్‌కు అనుగుణంగా క్లస్టర్ విధానంలో (ఊ, దీ, జ, ఙ, ఝ) నిర్వహిస్తున్నారు.

## ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్





**నరసాపురం జులై 09 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

నరసాపురం మండలంలోని తూర్పుతాళ్ళు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఉమా సమేత రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన బొమ్మిడి నాయకర్ రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, సుభిక్షం కలగాలని భగవంతుడిని ప్రార్థించారు. అనంతరం ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారంగా కరింశెట్టి వెంకటేశ్వరరావు రూ. 1,00,000 (ఒక లక్ష రూపాయలు) విరాళాన్ని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ చేతుల మీదుగా ఆలయ కమిటీకి అందజేశారు. ఈ కార్యక్రమం నేతలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పీఎం లంకలో సర్ సర్వే డిజిటలైజేషన్ ప్రక్రియను తనిఖీ చేసిన నరసాపురం తహసిల్దార్ నాగార్జున



**నరసాపురం జూలై 9 జనసముద్రం**

పీఎం లంక గ్రామంలో కొనసాగుతున్న సర్ సర్వే డిజిటలైజేషన్ ప్రక్రియను నరసాపురం తహసిల్దార్ నాగార్జున క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే పనుల పురోగతి, డిజిటలైజేషన్ విధానం, తదితర అంశాలను ఆయన పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.

సర్వే ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ నాగార్జున ఆదేశించారు. వివరాలను క్షుణ్ణంగా నమోదు చేసి డిజిటలైజేషన్ ప్రక్రియను సకాలం లో పూర్తి చేయాలని సూచించారు. ఈ తనిఖీలో రెవెన్యూ సిబ్బంది, బిఎల్వోలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న వరంగల్ నూతన పోలీస్ కమిషనర్ శ్వేత, ఐపీఎస్

**హనుమకొండ, జూలై 9(జనసముద్రం)**



వరంగల్ నగరంలోని చారిత్రక ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని వరంగల్ నూతన పోలీస్ కమిషనర్ శ్వేత, ఐపీఎస్ గురువారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆమెకు ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. అనంతరం కమిషనర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ మహామండపంలో వేదపండితులు మహాదాశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా అమ్మవారి శేష వస్త్రాలను కమిషనర్‌కు బహూకరించి, తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంట ఏసీపీ సత్యనారాయణ, సీఐ సుజాత పాల్గొన్నారు. అలాగే ఆలయ అధికారులు, అర్చకులు, వేదపండితులు, పోలీసు శాఖ అధికారులు తదితరులు హాజరయ్యారు.

## కాకర్లలో వీఏఎం బయో ఎరువుల తయారీపై రైతులకు శిక్షణ

**అర్ధవీడు, జూలై 9 (జన సముద్రం న్యూస్)**



అర్ధవీడు మండలంలోని కాకర్ల గ్రామంలో ఆత్మ (ఎ టి ఎం ఎ) సౌజన్యంతో ఏరువ వెంకటరెడ్డి గారి పొలంలో వీఏఎం (వీ ఎ ఎ) బయో ఎరువుల తయారీ విధానంపై రైతులకు క్షేత్రస్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి జి. శివగంగ ప్రసాద్ మాట్లాడుతూ, నేల సారాన్ని పెంపొందించడంలో, పంటల వేర్ల అభివృద్ధికి తోడ్పడడంలో బయో ఎరువులు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. రైతులు రసాయన ఎరువులతో పాటు జీవ ఎరువులను కూడా వినియోగించడం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చని సూచించారు.

శిక్షణలో వీఏఎం బయో ఎరువుల తయారీ విధానం, వినియోగం, ప్రయోజనాలను రైతులకు ప్రత్యక్షంగా వివరించారు.

ఈ కార్యక్రమంలో ఆత్మ సిబ్బంది దివ్యభారతి, వీఏఏ ఉమర్ పాల్గొని రైతులకు సాంకేతిక సూచనలు అందించారు.

## నూతన ఎస్సై కోటేశ్వరరావుకు ఘన సన్మానం

**వెలిగండ్ల, జూలై 9 (జన సముద్రం న్యూస్)**



వెలిగండ్ల పోలీస్ స్టేషన్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై కోటేశ్వరరావును నాగిరెడ్డిపల్లి గ్రామ వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ కార్యదర్శి జుటికే ఎజ్రా, మరపగుంట్ల గ్రామ వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బద్దిపూడి ప్రభుదాస్ (ప్రభు), కొటాలపల్లి గ్రామ పాస్టర్ యేసురత్నం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఎస్సై కోటేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పనిచేస్తానని తెలిపారు. పోలీసు శాఖకు ప్రజల సహకారం ఎంతో అవసరమని, సమస్యలను చట్టబద్ధంగా తెలియజేస్తే తక్షణమే స్పందించి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

## రాజంపేట పురపాలక సంఘం అమ్మవారి శాల సచివాలయం

**పి ఎస్ నెంబర్, 152**
**ఎస్ ఐ ఆర్ ఫామ్ నమోదు రాత్రి 9 వరకు**

**రాజంపేట టౌన్ జులై 09 జన సముద్రం న్యూస్**





ఆంధ్రప్రదేశ్ కడప జిల్లా రాజంపేట పురపాలక సంఘం నందు ఎస్ ఐ ఆర్ ఫామ్ నమోదులో ఉద్యోగులు రాత్రి 09 గంటల వరకు నమోదు చేస్తుండడం చూచి విచారించిన పత్రికా రంగం అక్కడి నమోదు కొరకు వేసి చూస్తున్న ప్రజలను అడిగి తెలుసుకుంటున్న పత్రికా బృందం సచివాలయం ఉద్యోగులను బి ఎల్ ఓ వెంకట కుమార్ తో సూపర్వైజర్ బత్తల హరిబాబు, సూపర్వైజర్ పవన్ కుమార్ రెడ్డి, బి ఎల్ ఓ సి జ్యోతి, టిడిపి152 బి ఎల్ ఎ తుమ్మలపెంట రాము నమోదు కార్యక్రమంలో రాత్రులు కూడా సచివాలయంలో వేచి ఉన్న ప్రజలు రహంతుల్లా, కరిముల్లా, ఓబులేసు, రామయ్య, కొండయ్య, రహంతుల్లా మొదలగువారు సచివాలయంలో ఎస్ ఐ ఆర్ ఫామ్ నమోదులో ఉన్నారు

## గోకుల్ కృష్ణ కేఫ్ అండ్ ఏసీ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథి ముక్కా వరలక్ష్మిరెడ్డి

**రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ జులై 09**

రైల్వేకోడూరు నియోజకవర్గం న్యూస్ ఇంచార్జ్ పాణ్యం లోకేష్ బాబు




ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పుల్లంపేట బైపాస్ రోడ్డు నందు నూతనంగా ఏర్పాటు చేసిన గోకుల్ కృష్ణ కేఫ్ అండ్ ఏ.సీ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమం రెస్టారెంట్ నిర్వాహకులు మారంరెడ్డి నాగార్జున రెడ్డి ,ఉమ్మడి నరేంద్ర ఆహ్వానం మేరకు రైల్వేకోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్, కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి గారి సతీమణి ముక్కా వరలక్ష్మి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన రెస్టారెంట్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అంతకు ముందు రెస్టారెంట్ నిర్వాహకులు ముక్కా వరలక్ష్మిరెడ్డి కి ఘన స్వాగతం పలికి, ప్రారంభోత్సవానికి హాజరైనందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ డి ఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



## కీసర గ్రామం లో ఎస్సి మాదిగ స్మశాన వాటికలో వసతులు లేక ఇబ్బందులు!





**కీసర డివిజన్ 1,మేడ్చల్ జిల్లా, జనసముద్రం న్యూస్. ఎస్ బాలకృష్ణ రెడ్డీ :**
కీసర గ్రామం లో ఎస్సి మాదిగ స్మశాన వాటికలో స్నానపు గదులు, నీటి సంపులు లేక జనాలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ముక్యంగా మహిళలలకు ఏర్పాటు చేసిన స్నానపు గదులలో సౌకర్యాలు లేక బహిరంగంగా చేయలేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని సామజిక సేవ కార్యకర్త శ్రీనివాస్ కోరారు.

## వర్షాభావంతో ఎండిపోతున్న వరి నార్లు.. దేవాదుల నీటిని వెంటనే విడుదల చేయాలి

### రైతు రక్షణ సమితి: హింగే భాస్కర్



**ఎల్కతుర్తి, జూలై 9,(జనసముద్రం)**
వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వరి నార్లు ఎండిపోతుండటంతో దేవాదుల ప్రాజెక్టు నుంచి వెంటనే చెరువులు, కుంటలకు సాగునీటిని విడుదల చేయాలని ఉమ్మడి కరీంనగర్హనుమకొండ జిల్లాల రైతు రక్షణ సమితి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో గురువారం రైతు రక్షణ సమితి అధ్యక్షుడు హింగే భాస్కర్ ఆధ్వర్యంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హింగే భాస్కర్ మాట్లాడుతూ జిల్లాలో వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో సాగునీటి కొరత తీవ్రంగా మారిందని, నీరు అందక వరి నార్లు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు.దేవాదుల ప్రాజెక్టు నుంచి అత్యవసరంగా చెరువులు, కుంటలకు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.రైతులే దేశానికి వెన్నెముక అని, వారి పంటలను కాపాడేందుకు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని సూచించారు.సాగునీరు అందక పంటలు దెబ్బతింటే రైతులు ఆర్థికంగా తీవ్ర నష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు.సమావేశంలో పాల్గొన్న రైతులు కూడా తమ పంటలకు తక్షణమే సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు సుఖినో సుధాకర్ రావు, మండల అధ్యక్షుడు కొక్కు తిరుపతి, కోదాడ మాధవరావు, రవీందర్ రావు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.


## వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరిగే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి

- విద్యాసంస్థల బందుకు సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు..
- సీపీఐ దామరచర్ల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్.



**దామరచర్ల మండలం.జులై 09.(జనసముద్రం న్యూస్):**
పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ లు మరియు ప్రభుత్వ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి సొంత భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని సిపిఐ దామరచర్ల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ డిమాండ్ చేశారు,రాష్ట్ర వామపక్ష విద్యార్థి ఐక్య సంఘాల పిలుపుమేరకు మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు దర్శనం వినయ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సిపిఐ దామరచర్ల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఈనెల 10వ తారీకు జరగబోయే విద్యాసంస్థల బంద్ కు సిపిఐ పార్టీ పూర్తి మద్దతు ప్రకటిస్తుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రభుత్వ విద్యాశాఖలోని వివిధ రకాల పోస్టులను వెంటనే భర్తీ చేసి విద్యావ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు,ప్రైవేటు పాఠశాలల ఫీజు ధరలను తగ్గించి విద్యా హక్కు చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పెండింగ్ ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులను విడుదల చేసి అద్దె వసతిగృహాలను నుండి విద్యార్థులకు విముక్తి కల్పించి సొంతభవనాలను నిర్మించాలని అన్నారు, విద్యాహక్కు చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఏది ఏమైనా ప్రతి పేదవారికి విద్య రాజ్యాంగ హక్కు కనుక వెంటనే విద్యను సంపూర్ణంగా పేద విద్యార్థులకు అందే విధంగా చూడాలని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు దర్శనం వినయ్,ప్రభు కిరణ్,గౌతమ్,శృతి,వర్షి,రాంబాబు,కిరణ్ కుమార్, సంతోష్,అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లికి జూలకంటి ప్రత్యేక పూజలు..!








**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జులై 09**
మండల పరిధిలోని తుమృకోట గ్రామంలో కొలువుదీరిన గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ తల్లి వార్షిక కొలుపులు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. గ్రామ తిరునాళ్లను పురస్కరించుకుని గురువారం అమ్మవారికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గ్రామ ప్రజలు,టిడిపి నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి గజమాలతో ఎమ్మెల్యేను ఘనంగా స్వాగతం పలికారు. మహిళల హారతులు, డీజే మోతలు,బాణాసంచా నడుమ భారీ ర్యాలీ గ్రామ పురవీధులను చుడుతూ.. అమ్మవారి ఆలయం వరకు సాగింది. అనంతరం ఆలయ ప్రదక్షిణలు అనంతరం గర్భాలయంలో ఉన్న ముత్యాలమ్మకు ఎమ్మెల్యే నమస్కరించి,పూజలు చేశారు. ఆలయం వెలుపల ఉన్న పోతురాజుకు,సిడిమానుకు కొబ్బరికాయ కొట్టి పూజలు చేశారు. అనంతరం కమ్మ సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుంకుమ బండికి ప్రత్యేక పూజలు చేసి, ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నాంపల్లి తెలుగు విశ్వవిద్యాలయాన్ని కాపాడాలి:

## జానపద గిరిజన విజ్ఞానపీఠం ఉద్యోగుల ధర్నా





**హనుమకొండ జూలై 9:(జనసముద్రం)**
నాంపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయ ప్రాంగణాన్ని యథాతథంగా కొనసాగించి, ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని జానపద గిరిజన విజ్ఞానపీఠం ఉద్యోగులు డిమాండ్ చేశారు.హైదరాబాద్‌లోని నాంపల్లి ప్రాంగణాన్ని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించాలనే ప్రతిపాదనను నిరసిస్తూ గురువారం వరంగల్ హంటర్ రోడ్డులోని జానపద గిరిజన విజ్ఞానపీఠం ప్రాంగణంలో టీచింగ్, నాన్-టీచింగ్, నాలుగో తరగతి ఉద్యోగులు ధర్నా నిర్వహించారు.
తెలంగాణ సంస్కృతి, భాష, జానపద కళలకు చిరునామాగా నిలిచిన నాంపల్లి తెలుగు విశ్వవిద్యాలయ ప్రాంగణాన్ని ప్రభుత్వం పరిరక్షించాలని వారు కోరారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ, విశ్వవిద్యాలయ ఆస్తులను పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యత అని, విద్యా, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడే దిశగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అలాగే శుక్రవారం హైదరాబాద్ నాంపల్లి ప్రాంగణంలో నిర్వహించే రిలే నిరాహార దీక్షలో పాల్గొనేందుకు తాము పెద్ద సంఖ్యలో తరలివెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ ఆమేర్ అలీఖాన్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ శ్రీమంతుల దామోదర్, డాక్టర్ బాసాని సురేష్, డాక్టర్ చూరేపల్లి రవికుమార్, డాక్టర్ నోముల రాజు, టెక్నికల్ అసిస్టెంట్ డాక్టర్ గంప సతీష్, సిబ్బంది సునంద, అంజనేయులు, అశోక్, కస్తూరిబాయి, సులోచన తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా కొనసాగుతున్న సుంకిరెడ్డి మెగా ఉచిత కంటి వైద్య శిబిరం.



**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**
ఆరు రోజులుగా కంటి శిబిరాన్ని 5,200 మందికిపైగా సందర్శించగా 3,170 మందికిపైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించగా,2,038 మందికిపైగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేయగా 180 మంది కంటి శుక్లాల ఆపరేషన్లకు ఎంపికయ్యారు,
మూడురోజులుగా " 98 మంది కంటి శుక్లాల పేషెంట్లకు విజయవంతంగా ఆపరేషన్లు పూర్తి" .
రేపటితో ముగియనున్న ఉచిత కంటి పరీక్షలు.
ఆదివారం వరకు కొనసాగనున్న కంటి శుక్లాల ఆపరేషన్లు.
ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు & టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి. సహకారంతో.
ప్రముఖ కంటి వైద్య నిపుణులు శంకర నేత్రాలయ చెన్నైవారిచే
తలకొండపల్లిలోని దేవకి ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్న మెగా ఉచిత కంటి వైద్య శిబిరం ఆరవ రోజుకు చేరుకుని ప్రజల నుంచి అపూర్వ స్పందనతో గ్రామీణ ప్రాంత ప్రజలకు విజయవంతంగా సేవలను అందిస్తున్నారు,
శిబిరం సేవలు విజయవంతంగా కొనసాగుతున్న సందర్భంగా సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి మాట్లాడుతూ.గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యాధునిక కంటి వైద్య సేవలను పూర్తిగా ఉచితంగా అందించాలనే లక్ష్యంతో ఈ మెగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు,
పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల కారణంగా కంటి చికిత్సలను వాయిదా వేయాల్సిన పరిస్థితి ఉండకూడదనే ఉద్దేశంతో శంకర నేత్రాలయ నిపుణులచే ఇక్కడే ఏర్పాటు చేసిన మొబైల్ సర్జికల్ యూనిట్ లో ఈ సేవలను అందిస్తున్నామని పేర్కొన్నారు,
కంటి చూపు అనేది ప్రతి మనిషి జీవితంలో అత్యంత విలువైన వరమని, ఒక వ్యక్తికి చూపు తిరిగి రావడం అంటే ఆ కుటుంబమంతటికీ కొత్త జీవితాన్ని అందించినట్లేనని అన్నారు,ఈ శిబిరం ద్వారా వేలాది మంది ఉచిత కంటి పరీక్షలు చేయించుకోవడం, వేలాది మందికి కంటి అద్దాలు అందించడం, వందలాది మందిని శుక్లాల శస్త్రచికిత్సలకు ఎంపిక చేయడం ఎంతో సంతృప్తిని కలిగిస్తోందని చెప్పారు.
శంకరనేత్రాలయ వైద్యులు అత్యున్నత ప్రమాణాలతో చికిత్సలు అందిస్తున్నారని, ఇప్పటికే 98 మంది పేషెంట్లకు విజయవంతంగా శస్త్రచికిత్సలు పూర్తయ్యాయని తెలిపారు, శస్త్రచికిత్సల అనంతరం పేషెంట్ల ఆరోగ్య పరిస్థితిని కూడా వైద్య బృందం నిరంతరం పర్యవేక్షిస్తోందని,
ఈ శిబిరానికి ప్రజలు చూపిస్తున్న అపూర్వ ఆదరణ తమపై ఉన్న విశ్వాసానికి నిదర్శనమని పేర్కొంటూ, ప్రతి ఒక్కరికీ అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం ఐక్యత ఫౌండేషన్ లక్ష్యమని అన్నారు,భవిష్యత్తులో కూడా విద్య, వైద్యం, ఉపాధి, సామాజిక సేవల రంగాల్లో మరిన్ని ప్రజా సంక్షేమకార్యక్రమాలనుచేపట్టనున్నట్లు వెల్లడించారు,
శిబిరానికి ప్రజల నుంచి వస్తున్న విశేష స్పందన ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు, రేపటితో ఉచిత కంటి పరీక్షలు ముగియనున్నందున ఇంకా పరీక్షలు చేయించుకోని వారు తప్పకుండా శిబిరానికి రావాలని విజ్ఞప్తి చేస్తూ అలాగే కంటి శుక్లాల శస్త్రచికిత్సలు ఆదివారం వరకు కొనసాగుతాయని తెలిపారు
ఈ కార్యక్రమంలో.వెంకట్రావ్ పేట్ సర్పంచ్ ఉమ్మడి మహేష్,గట్టిప్పలపల్లి సర్పంచ్ జినుకుంట్ల చంద్రశేఖర్,గౌరిపల్లి సర్పంచ్ కళ్యాణ్. నాయక్, ఉపసర్పంచ్ రమేష్ యాదవ్,మాజీ ఎంపీటీసీ రాములు,మాజీ సర్పంచ్ నరేందర్ గౌడ్, సీనియర్ నాయకులు శేఖర్ రెడ్డి,రాజేంద్ర రెడ్డి,మురళీ గౌడ్,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, విజయ్ కుమార్,శంకర నేత్రాలయ వైద్య బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మప్ప కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీ తలారి రంగయ్య. రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేత.






**కుందుర్పి /కంబదూరు, జూలై 9 (జనసముద్రం) న్యూస్ :**
కంబదూరు మండలం ఓబుగానిపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు తిమ్మప్ప ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, ఆయన కుటుంబాన్ని అనంతపురం మాజీ ఎంపీ, కల్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య గురువారం పరామర్శించారు.
తిమ్మప్ప నివాసానికి చేరుకున్న తలారి రంగయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబ అవసరాల నిమిత్తం రూ. 10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి తిమ్మప్ప ఎంతో కృషి చేశారని, ఆయన అకాల మరణం పార్టీకి తీరని లోటని అన్నారు. తిమ్మప్ప కుటుంబానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. భగవంతుడు తిమ్మప్ప ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ములకనూరు తిమ్మరాయుడు, ఎంపీపీలు భీమేష్, మారుతమ్మ ఆంజనేయులు, డాక్టర్ల విభాగం జిల్లా అధ్యక్షుడు బొమ్మయ్య, మండల కన్వీనర్లు గొల్ల హనుమంతరాయుడు, పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి, ఎం.ఎస్. హనుమంతరాయుడు, గొల్ల సూరి, రైతు విభాగం జిల్లా కార్యదర్శి గాజుల రామాంజనేయులు, తిమ్మాపురం సర్పంచ్ హరి, ఆర్టీఐ నియోజకవర్గ కన్వీనర్ కంబదూరు కిరణ్, అనుబంధ విభాగాల నియోజకవర్గ అధ్యక్షులు దొడగట్ట మురళి, పాతలింగ,ఎంపీటీసీబసప్ప,స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియలో ప్రజల సమస్యలపై తహసీల్దార్‌తో సమీక్ష వార్ రూమ్‌కు వచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందించిన వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఎస్. నిసార్ అహమద్





**జనసముద్రం న్యూస్, మదనపల్లె, జూలై 9:**
మదనపల్లె పట్టణంలోని స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) ప్రక్రియకు సంబంధించి ఏర్పాటు చేసిన వార్ రూమ్‌ను పలువురు ప్రజలు సంప్రదించి, ఓటరు నమోదు, వివరాల సవరణ, మ్యాపింగ్ తదితర అంశాలకు సంబంధించిన సమస్యలను తెలియజేశారు.
ఈ నేపథ్యంలో మదనపల్లె నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్. నిసార్ అహమద్ సబ్ కలెక్టర్ గారి సూచన మేరకు మదనపల్లె మండలం ఈశ్వరమ్మ కాలనీ గ్రామ పంచాయతీ పరిధిలో మండల తహసీల్దార్ శ్రీమతి మాధవితో కలిసి క్షేత్రస్థాయిలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఓటరు వివరాల నమోదులో తలెత్తుతున్న ఇబ్బందులు, దరఖాస్తుల స్వీకరణ, మ్యాపింగ్ ప్రక్రియ తదితర అంశాలపై అధికారులతో సమగ్రంగా సమీక్షించి సమస్యలను పరిష్కరించారు.
ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, రాజకీయ పార్టీలతో కలసి అర్హులైన ప్రతి ఓటరుకు న్యాయం జరిగేలా పారదర్శకంగా, వేగవంతంగా సర్ ప్రక్రియను నిర్వహించాలని ఎస్. నిసార్ అహమద్ సూచించారు. వార్ రూమ్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కరించేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని ఆయన తెలిపారు. ఈ మేరకు ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో పార్టీ మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి ఎస్ రెడ్డి, మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి కరీముల్లా, మాజీ ఎం పి టి సి శ్రీకాంత్ రెడ్డి, ఫయాజ్, కొత్తపల్లి మహేశ్, బ్రసీ, బయ్యా రెడ్డి, మహబూబ్ భాషా, శంకరనాయక్, మస్తాన్ , సలీం, రామకృష్ణా రెడ్డి, వాసు, ఫయాజ్ ఖాన్, నవీద్ బాయమ్మ తదితరులతో పాటూ బీ ఎల్ ఓ లు, బీ ఎల్ ఏ లు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శుక్రవారం ,జూలై 10,2026

# వేమారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే..!

**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జూలై 09**

వెల్దుర్తి మండల టిడిపి యువ నాయకులు పులుసు వేమారెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడి, స్థానిక రవితేజ హాస్పిటల్ నందు వైద్య చికిత్స పొందుతున్నారని తెలుసుకున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి.., గురువారంహాస్పిటల్‌కి వెళ్లి ఆయనను పరామర్శించారు. అందిస్తున్న వైద్య చికిత్సను వైద్యులను అడిగి ఆరా తీశారు. త్వరగా కోలుకోవాలని వేమారెడ్డికి ఎమ్మెల్యే ధైర్యం చెప్పారు.



ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు వెల్దుర్తి మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ఇందిరానగర్‌లో ఉచిత వైద్య శిబిరం..

## గ్రామస్తులకు ఆరోగ్య పరీక్షలు, మందుల పంపిణీ



**ఎల్కతుర్తి, జూలై 9,(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని ఇందిరానగర్ గ్రామంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో, ఎల్కతుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సహకారంతో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అంబాల రాజు కుమార్ విజ్ఞప్తి మేరకు ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ సౌమ్య ఆధ్వర్యంలోని వైద్య బృందం గ్రామ ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సేవలు అందించింది. శిబిరంలో రక్తపోటు, మధుమేహం, జ్వరం తదితర సాధారణ ఆరోగ్య సమస్యలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే కాలానుగుణ వ్యాధుల నివారణ, వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, తల్లి-శిశు ఆరోగ్య సంరక్షణపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అంబాల రాజు కుమార్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు గ్రామపంచాయతీ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను తరచూ నిర్వహిస్తామని తెలిపారు. గ్రామస్తులు ఆరోగ్య పరీక్షలను నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి గబ్బిటి స్వామి, ఏఎన్ఎంలు స్వరూప రాణి, పుష్పలత, ఆశా వర్కర్ మాధవి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కడారి రాజారాం, వైద్య సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహేశ్వరం ప్రభుత్వ దవాఖానలో ప్రసవాల సంఖ్య పెరిగే విధంగా కృషి..

## సూపరిండెంటెంట్ డాక్టర్ రాజగోపాల్..

**మహేశ్వరం, జూలై 9, జన సముద్రం న్యూస్:**

మహేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయడం జరుగుతుందని సూపరిండెంట్ డాక్టర్ రాజగోపాల్ తెలిపారు. గురువారం ప్రభుత్వ ఆసుపత్రిలో పేద రోగులకు అందుతున్న వైద్య సేవల కోసం ఆరా తీసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహేశ్వరం ప్రభుత్వాసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచడంతోపాటు పేద సామాన్య మధ్యతరగతి వర్గాల గర్భిణీ స్త్రీలకు నైపుణ్యం కలిగిన గైనకాలజిస్టులు డాక్టర్ రాజగోపాల్, డాక్టర్ సీమా మధుకర్ లతో వైద్య పరీక్షలను నిర్వహించి సుఖప్రసవాలను జరిగే విధంగా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని అన్నారు.




ప్రతి గ్రామంలోని ఆశా వర్కర్లు అంగన్వాడీ కార్యకర్తలు ఏఎన్ఎం లు కందుకూరు, లేమూరు, దుబ్బచర్ల సంబంధిత పిహెచ్ సి వైద్యాధికారులు అవగాహన కల్పించి మహేశ్వరం ప్రభుత్వ దవాఖాన (సెకండరీ హెల్త్ కేర్ సెంటర్) లో చేర్పించే విధంగా సమన్వయంతో పసవాల సంఖ్య ను పెంచే విధంగా కృషి చేయాలని ఆయన సూచించారు. సోమ, బుధ వారాలలో గర్భిణీ స్త్రీల పరీక్షలు, మంగళ, గురు వారాలలో ఎలక్టివ్ పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ ప్రాంతం నుండి నగరంలోని జెజ్జిఖాన, కోఠి ప్రసూతి వైద్యశాలకు వెళుతున్నారని అన్నారు. ఈ ప్రాంత ప్రజలు మహేశ్వరం ప్రభుత్వ వైద్యశాలలో అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# మేకల (బిక్షం) దాస్ కి జన్మదిన శుభాకాంక్షలు

## తెలియజేసిన అక్కయ్య

**జనసముద్రంన్యూస్, మాచర్ల నియోజకవర్గం, జూలై 9;**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమీషన్ మెంబర్ మేకల (బిక్షం) దాస్ కి తెలుగుదేశం పార్టీ మాచర్ల నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బుట్టి అక్కయ్య తన హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అక్కయ్య మాట్లాడుతూ.. మేకల (బిక్షం) దాస్ మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.




# ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నాగేశ్వరరావు సతీమణి అంత్యక్రియలు



**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది జూలై 9**

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం ఎంఆర్పిఎస్ అధ్యక్షులు శ్రీ పెదపూడి నాగేశ్వరరావు మాదిగ నాగేశ్వరరావు మాదిగ సతీమణి పెదపూడి విజయలక్ష్మి అంతిమయాత్రలో పాల్గొన్న ఉమ్మడి అల్లూరి సీతారామరాజు జిల్లా ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు మోర్త బుజ్జి బాబు, పాడేరు ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు ముసురు పాము ధారబాబు, అరకు పార్లమెంట్ ఎంఎస్పి గౌరవ అధ్యక్షులు శ్రీ కుందూరు రాజు, అల్లూరి జిల్లా ఎమ్మెస్ పి ఉపాధ్యక్షులు శ్రీ మోర్త లాజరు , పాడేరు నియోజకవర్గం ఎంఎస్పి అధ్యక్షులు శ్రీ చిందాడా చిన్న బాబాయ్, చింతపల్లి మండలం ఎమ్మెస్పీ అధ్యక్షులు చిందాడా అప్పారావు, చింతపల్లి మండల ప్రధాన కార్యదర్శి కుందూరు వెంకటరావు, ఉమ్మడి అల్లూరి జిల్లా మహిళా సమాఖ్య ఉపాధ్యక్షురాలు శ్రీ చిందాడా జయలక్ష్మి , చింతపల్లి మండల మహిళా సమైక్య నాయకత్వం తదితరులు పాల్గొన్నారు. నాగేశ్వరరావు కుటుంబానికి ఆ దేవుడు ఓదార్పు ఆదరణ కలుగు చేయాలని తన భార్య ఆత్మకు శాంతి చేకూరాలని ఎమ్మార్పీఎస్ నాయకులందరూ కోరుకుంటున్నారు.

# గుర్రంకొండ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన కలెక్టర్, ఎస్పీ.

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జులై 9:-**

జిల్లా కలెక్టర్ శ్రీ నిశాంత్ కుమార్ ఐఏఎస్ గారు, ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు, సంయుక్తంగా గుర్రంకొండ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు బాధితులతో నేరుగా మాట్లాడి పోలీసు సేవలపై ఆరా తీశారు.

మహిళలు, చిన్నారుల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పోక్సో, బాల్య వివాహాల నివారణ కేసులపై ప్రత్యేక నిఘా ఉంచి,బాధితులకు సత్వర న్యాయం అందించాలని అధికారులను ఆదేశించారు. మహిళా పోలీసులు (GMSK) ఎల్లప్పుడూ క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ, బాధితుల



సమస్యలను వేగంగా పైఅధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు.

గ్రామాలు, విద్యాసంస్థల్లో పర్యటిస్తూ మహిళా



చట్టాలు, రక్షణ మార్గాలపై ప్రజలకు, విద్యార్థినులకు నిరంతరం అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సవరణకు సమయం తక్కువ ప్రతి ఇంటి సర్వే వేగవంతం చేయాలి: జనసేన మండల అధ్యక్షుడు చిట్టం మురళి

**అనంతగిరి జనసముద్రం న్యూస్: జులై 10**

ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదు కావడం, అర్హత లేని పేర్లు తొలగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జనసేన పార్టీ అనంతగిరి మండల అధ్యక్షుడు చిట్టం మురళి పేర్కొన్నారు.

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా అనంతగిరి మండలం ఎగువశోభ పంచాయతీ కొత్తవలస గ్రామంలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా సర్వే నిర్వహిస్తున్న అధికారులతో మాట్లాడిన మురళి, ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువు చాలా తక్కువగా ఉన్నందున ప్రతి ఇంటిని చేరుకొని అర్హులైన ప్రతి పౌరుడి వివరాలు నమోదు చేసే ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సూచించారు.

ఓటరు జాబితా అనేది ప్రజాస్వామ్యానికి పునాది అని పేర్కొన్న ఆయన, ఎవరూ తమ ఓటు హక్కును



కోల్పోకుండా అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, బూత్ స్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కోరారు. గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలు కూడా సర్వే బృందాలకు పూర్తి సహకారం అందించి అవసరమైన పత్రాలను అందించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా విధులు నిర్వహిస్తున్న అధికారుల సేవలను మురళి అభినందిస్తూ, ఎండ, వర్షాలను లెక్కచేయకుండా ఇంటింటికీ వెళ్లి ప్రజలకు సేవ చేస్తున్న సిబ్బంది కృషి ప్రశంసనీయమన్నారు. ప్రజల భాగస్వామ్యంతో ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసి, ఒక్క అర్హుడి పేరు కూడా మిస్ కాకుండా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో విలేజ్ రెవెన్యూ అధికారి రాజేశ్వరి, ఎగువశోభ గ్రామ సచివాలయ సిబ్బంది భానుమూర్తి, చంద్రమౌళి, అరుణ్, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సమ్మ, వెలుగు వీవో శిరీష, జనసేన పార్టీ మండల కార్యదర్శి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

"ప్రతి అర్హుడికి ఓటు హక్కు ప్రతి ఓటుకు విలువ" అనేలక్ష్యంతోఅధికారులు,సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ప్రజలు కలిసి పనిచేస్తే ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ఆదర్శవంతంగా నిలుస్తుందని, అనంతగిరి మండలాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ మండలంగా తీర్చిదిద్దాలని చిట్టం మురళి ఆకాంక్షించారు.

# శ్రీ వాసవి సేవా అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో భోజనాల పంపిణీ





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, జూలై 9:**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల నందు ప్రతినెలా 9వ తేదీన గర్భిణీ స్త్రీల కొరకు పి.ఎం.ఎస్.ఎం.ఏ కార్యక్రమానికి వచ్చే గర్భిణీ స్త్రీలు, ఆశా వర్కర్లు, పేషెంట్లు, ఏ ఎన్ ఎం ఎస్ లు, ఎం ఎల్ హెచ్ పి ఎస్ లు, స్టాఫ్ కు 200 మందికి అన్న ప్రసాద భోజనాల పంపిణీకి సహకరించిన దాతలు సముద్రాల ప్రకాష్(యుఎస్ఏ) ధర్మపత్ని రేణుక కూతురు శృతి, కుమారుడు శ్రీకర్, సహకారంతో అన్న ప్రసాద భోజనాలు అందించడం జరిగింది. వెలుగురు శేషారావు ధర్మపత్ని భారతి పర్యవేక్షణలో ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, చిన్ని అనంతలక్ష్మి, చింతల శారద, పల్లా పద్మ, బళ్లారి పార్వతి, మాడిశెట్టి పుష్పలత సూరే ధనలక్ష్మి, గుండా మహేశ్వరి, పోలూరి రాజ్యలక్ష్మి, యక్కల రమాదేవి, మనిగణ సీతమ్మ, వైద్యశాల డాక్టర్లు డాక్టర్ లక్ష్మీ మౌనిక, డాక్టర్ రమ్య రిటైర్డ్ సి హెచ్ ఓ కే. మల్లయ్య, సూపర్వైజర్ మస్తాన్ వలి , హెల్త్ అసిస్టెంట్ ఎం లాలు నాయక్ తదితరులు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వెల్దండ కేంద్రంలో ఘనంగా 78వ ఆవిర్భావ దినోత్సవం

**వెల్దండ,జూలై,10(జనసముద్రం న్యూస్)**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ 78వ ఆవిర్భవ దినోత్సవం, జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా వెల్దండ మండల కేంద్రంలో పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి జాతీయ విద్యార్థి దినోత్సవం జరుపుకోవడం జరిగింది. వెల్దండ కేంద్రంలోనీ కోట మైసమ్మ గుడి ఆవరణలో వెల్దండ ఏబీవీపీ మండల కన్వీనర్ రేణుకుంట్ల శ్రీకాంత్ భారతమాత ఫోటోకు పూలమాలలు వేసి అనంతరం ఏబీవీపీ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏబీవీపీ పూర్వ నాయకుడు నకరకంటి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ.... అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపి 1949 జూలై 9న ఆబిర్భించిన విద్యార్థి పరిషత్ నేటితో 78వ ఆవిర్భవ దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా దేశ నిర్మాణంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ప్రత్యేక అధ్యాయాన్ని లిఖించుకుందని 5 మంది విద్యార్థులతో ప్రారంభమై కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అటాక్ నుంచి కటక్ వరకు 78 లక్షల విద్యార్థుల సభ్యత్వంతో ప్రపంచంలోనే అతి పెద్ద విద్యార్థి సంఘంగా నిలిచింది ఏబీవీపీ



నినాదాలు నేడు దేశానికి విధానాలుగా మారాయి అని, కాశ్మీర్ ఆర్టికల్ 360 రద్దుకై నినదించి ఉద్యమించి విజయం సాధించిన ఘనత ఏబీవీపీ దాని, అక్రమ వలసదారుల వల్ల ఏర్పాడే జాతీయ భద్రత విషయంలో ఏబీవీపీ చేసిన ఉద్యమాలు నేడు ఈశాన రాష్ట్రంలో భారత్తో బలంగా నిలుచుటకు ఆధారం అయ్యిందని, తెలంగాణ బెంగాల్ , కేరళ మరియు దేశవ్యాప్త వివిధ రాష్ట్రాల వామపక్ష విదేశీ కుట్రలను అర్బతక నక్సలైట్ల తూటాలకు ఎదిరించి జాతీయవాదాన్ని పెంపొందించి, వ్యక్తి నిర్మాణమే జాతీయ నిర్మాణం ,అంటూ ముందుకు సాగింది భారత దేశంలో ప్రపంచంలోనే విశ్వ గురువుగా నిలుపుటకు ఏబీవీపీ 78 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఈ ప్రయాణంలో ప్రతి విద్యార్థి భాగస్వామ్ కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏబీవీపీ వెల్దండ మండల కో కన్వీనర్ రేణుకుంట్ల శివచరణ్ , ఏబీవీపీ పూర్వ నాయకులు తంబాలు, దేవేందర్, శోభన్, పాండు, రమేష్, రాజు, శ్రీశైలం, కొండలు, ఉమేష్, అనిల్, ఏబీవీపీ కార్యకర్తలు మణికంఠ, అభిలాష్, సిద్ధార్థ్, చరణ్, మణికంఠ, దినేష్, అవినాష్ పాల్గొనడం జరిగింది.

# గుడిసెలు లేని ఇండ్లను నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం..

## గంగారం సర్పంచ్ మునావత్ దేవేందర్ నాయక్..



**మహేశ్వరం, జూలై 9, జన సముద్రం న్యూస్:**

గుడిసెలు లేని ఇండ్లను నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం అని గంగారం సర్పంచ్ మునావత్ దేవేందర్ నాయక్ తెలిపారు. గురువారం గంగారం తండా లో మునావత్ బుజ్జి నీలియ నాయక్ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆయన అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి చేరే విధంగా కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని ఆయన సూచించారు. నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుందని తెలిపారు. గంగారం గ్రామ పంచాయతీలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లను అందించడమే తన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహేందర్, సెక్రెటరీ మహేష్, వార్డు సభ్యులు రవి, మోహన్ నాయక్, ధర్మ, దేవ,రాజు, జ్యోతి, గోపి, లావణ్య, శ్రీనివాస్, బుజ్జి, నిలియా, ఎం రాజా, శ్రీనివాస్ శాంతి పాల్గొన్నారు.